


13వ పేజీలో..

## రిటర్నింగ్ ఆఫీసర్లు బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 02, డిసెంబర్ 2025 | 16 పేజీలు





# భారీగా నామినేషన్ల.. దాఖలు

2 లో..

- కేంద్రాలను పరిశీలించిన పరిశీలకులు
- నామినేషన్ వేసేందుకు బారులు తీరిన అభ్యర్థులు
- నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్లు
- సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన ఎస్పీలు
- నేడు రెండో విడత నామినేషన్ల దాఖలు కు తుది గడువు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండవ విడత నామినేషన్ల స్వీకరణలో భాగంగా రెండవ రోజైన సోమవారము సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మంచి రోజు కావడంతో ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కేంద్రాల వద్ద నామినేషన్ పత్రాలను పట్టుకుని అభ్యర్థులు బారులు తీరారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి వరకు ఆయా మండలాలలో అధికారులు వచ్చిన నామినేషన్లను లెక్కిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలో 181 గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలకు, 1628 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లను స్వీకరించారు. అదేవిధంగా నల్లగొండ జిల్లాలోని పది మండలాల పరిధిలోని 282 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 2,418 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లను స్వీకరించారు.

భారీగా నామినేషన్లు రావడంతో ఎంతమంది వేశారు అనేది అధికారులు రాత్రి వరకు లెక్కించే పనిలో ఉన్నారు. సూర్యాపేట జిల్లాలోని చిలుకూరు, కోదాడ, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతే, చివ్వెంలా, పెన్ పహాడ్ మండలాల పరిధిలోని నామినేషన్ కేంద్రాల్లో నామినేషన్లను స్వీకరించారు. నల్గొండ జిల్లాలోని అడవిదేవులపల్లి, అనుమల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూరా, తిరుమలగిరి సాగర్, త్రిపురవరం, వేములపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో నామినేషన్లను స్వీకరించారు. సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం మండలం చాకిరాల, నడిగూడెం గ్రామాలలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జనరల్ పరిశీలకులు రవి నాయక్ పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మోతె గ్రామపంచాయతీ, చందుపట్ల గ్రామపంచాయతీ కార్యాలయా లలో ఏర్పాటుచేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. ఆర్వోలకు పలు సూచనలు చేశారు. జిల్లాలో 49 కేంద్రాల్లో నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఆలస్యం చేయకుండా ముందుగా నామినేషన్లు వేసే విధంగా చూడాలన్నారు.





- నేటి నుంచి ప్రారంభమైన మద్యం షాపులు
- డిసెంబర్ 17 వరకు ఫుల్ డిమాండ్
- స్థానిక ఎన్నికల నేపథ్యంలో వ్యాపారంలో జోష్

# ఎన్నికల.. కిక్కు

2 లో..

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగానే జిల్లాలో రాజకీయ సందడి మొదలైంది. అదే వేడి ఇప్పుడు వైన్ షాపుల వరకు చేరింది. నేటి నుంచి తెరుచుకున్న కొత్త మద్యం దుకాణాలు ఉదయం నుంచే వినియోగదారులతో కిక్కిరిశాయి. డిసెంబర్ 17 వరకు ఈ రద్దీ ఎక్కువ కనిపించే అవకాశాలు ఉన్నాయని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి.

**మద్యం వ్యాపారానికి బంపర్ సీజన్..**

ఎన్నికలు అంటే గ్రామాలు, పంచాయతీలు, పట్టణాలన్నీ ఒక వేడి వాతావరణంలోకి వెళ్లిపోతాయి. ఆ వేడి మద్యం విక్రయాలను కూడా బలంగా ప్రభావితం చేస్తుంది.సాధారణ

# సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

2 లో..

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాగంగా జోనల్ అధికారులు తమ విధులు బాధ్యతాయుతంగా పని చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల జోనల్ అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సమీక్షించి తగు సూచనలు , సలహాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జోనల్ అధికారులు ఎన్నికల నిర్వహణలో కీలక సమన్వయకర్తగా పోలింగ్ సాఫీగా జరిగేలా, శాంతి భద్రత కాపాడబడేలా, సామగ్రి మరియు సిబ్బంది సమయానికి అందుబాటులో ఉండేలా చూసే బాధ్యత జోనల్ అధికారుల పై ఉందన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జోనల్

## భారీగా నామినేషన్లు దాఖలు

(మొదటి పేజీ తరువాయి..)

ఐదు గంటల లోపు కేంద్రాల్లోకి వచ్చిన అభ్యర్థులను నామినేషన్లు వేసేందుకు టోకెన్స్ ఇచ్చి నామినేషన్లు స్వీకరించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు ఎకౌంటు కలిగి ఉండాలని, కొత్త బ్యాంకు ఎకౌంటు లేకపోతే స్క్రూట్ ని లోపు బ్యాంక్ అకౌంట్ వివరాలు సమర్పించాలన్నారు. మొదటి విడత నామినేషన్ల స్క్రూట్ ని పూర్తి అయిందని తెలిపారు. ఎన్నికలకు 5 అంచల పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. విడతలవారీగా 1500 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సమస్య సృష్టించే వారిని బైండోవర్ చేస్తామన్నారు. అంతరాష్ట్ర అంతర్ జిల్లా సరిహద్దులలో ఏడు చెక్పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఎస్పి నర్సింహ కోరారు. ప్రణాళిక బద్ధంగా పటిష్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలన్నారు. ఎన్నికల కోడ్ ముల్లంగిస్తే , నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ అమలు చేస్తామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సమస్యత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నట్లు బైండ్ ఓవర్ నిబంధనల గురించి వివరిస్తున్నట్లు తెలిపారు. గతంలో నేరాలకు పాల్పడ్డ వారిని సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిని గుర్తించి తిరిగి ఎలాంటి నేరాలకు పాల్పడమని సమస్యలు సృష్టించమని ముందస్తుగా పూచీకత్తుతో 2 లక్షల నుండి 5 లక్షల వరకు బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. జిల్లా పోలీస్ కళాబృందం సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి పట్ల అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. ఏడు చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. కోదాడ రూరల్ పరిధి జాతీయ రహదారి 65 రామాపురం వద్ద ఒక చెక్ పోస్టు, చింతలపాలెం పరిధి దొండపాడు, మఠంపల్లి పరిధిలోని మట్టపల్లి బ్రిడ్జి, తిరుమలగిరి పరిధిలోని పాత తిరుమలగిరి, మద్దిరాల పరిధిలోని కుంటిపల్లి, మోతే పరిధి మామిళ్లగూడెం, సూర్యాపేట రూరల్ పరిధి టేకుమట్ల వద్ద చెక్పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదు అంచల భద్రతను ఏర్పాటు చేసి రూట్ మొబైల్స్ ఎస్పీ ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, డి.ఎస్.పి ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 50 కేసుల్లో నాలుగు లక్షల 50 వేలు విలువైన 590 లీటర్ల అక్రమ మద్యం సీజ్ చేసినట్లు 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగిందన్నారు. 122 కేసుల్లో 291 మందిని బైండోవర్ చేసామన్నారు. జిల్లాలో మొదట విడత ఎన్నికల్లో 47, రెండో విడత ఎన్నికల్లో 65, మూడో విడత ఎన్నికల్లో 58 గ్రామాలను సమస్య ఆత్మక గ్రామాలుగా గుర్తించి పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడత రూటు మొబైల్స్ 58, రెండవ విడత రూటు మొబైల్స్ 47, మూడవ విడత రూటు మొబైల్స్ 45 ఏర్పాటు చేశామన్నారు. ఎస్ ఎస్ టి లు నాలుగు, ఎంసీసీలు 23, ఎఫ్ ఎస్ టి 23, పోలీస్ స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 18 ఏర్పాటు చేశామన్నారు. నల్లగొండ జిల్లాలోని దామరచర్ల గ్రామపంచాయతీలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. హెల్ప్ డెస్క్, ఎన్నికల నోటిఫికేషన్ ప్రచురించారా లేదా పరిశీలించారు. వచ్చిన నామినేషన్లన్నీ ఎప్పటికప్పుడు స్కాన్ చేసి రిజిస్టర్లలో నమోదు చేయాలని వివరాలను సకాలంలో డిపిఓ కార్యాలయానికి పంపాలన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని పెదవురా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. నామినేషన్ తో పాటు కుల ధ్రువీకరణ పత్రం బదులు గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించిన అంగీకరించాలని సూచించారు. నామినేషన్ల పరిశీలన సమయం వరకు కుల ధ్రువీకరణ పత్రము సమర్పించవచ్చున్నారు. నామినేషన్ లో పేర్కొన్న అంశాలన్నీ పూర్తిచేసేలా అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. నామినేషన్లన్నీ వెంటనే టీ పోల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. నల్లగొండ జిల్లాలోని పెద్దవూర, హాలియా, పులిమామిడి సమస్యాత్మక గ్రామాలలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఎన్నికల నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఘర్షణలకు తావు ఇవ్వకుండా అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. ఎన్నికల్లో గొడవలను గతంలో సృష్టించిన వారిని బైండోవర్ చేస్తున్నట్లు వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో నగదు మద్యం ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిగూ పెట్టామన్నారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఒకవైపు జిల్లా కలెక్టర్లు మరోవైపు ఎస్పీలు పకడ్బందీ చర్యలను తీసుకుంటున్నారు.

## ఎన్నికల కిక్కు

(మొదటి పేజీ తరువాయి..)

రోజుల్లో అమ్మే కేసులు ,ఇప్పుడు వైన్ షాపులో రెట్టింపు కేసుల అమ్మకాలు నమోదు చేస్తున్నాయి.ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని ప్రధాన పట్టణ కేంద్రాల్లో రాత్రి 8 గంటలకే కొన్ని బార్లు నో స్టాక్ ' బోర్డులు పెట్టాల్సి వాతావరణ కనిపిస్తుంది.గత స్థానిక సంస్థల ఎన్నికలతో పోలిస్తే ఈసారి 30 నుంచి 40 శాతం అదనపు వ్యాపారం జరిగే అవకాశముంది. గ్రామీణ ఎన్నికల సమయంలో మద్యం వినియోగం పాత్రను ఎవరూ దాచరు.. కానీ ఎవరూ బహిర్గతం చేయరు.ఈసారి కూడా అభ్యర్థుల అనుచరులు ముందుగానే భారీ స్టాకులు కొనుగోలు చేయడం, రహస్యంగా పల్లెల్లో నిల్వలు చేసుకోవడం లాంటివి జరుగుతున్నట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి.ఓటర్లను ప్రభావితం చేయడానికి మద్యం కీలక ఆయుధంగా ఉపయోగపడుతుందని కొంత మంది అభ్యర్థులు బహిరంగంగానేఅంగీకరించకపోయినా, పరిస్థితులు మాత్రం స్పష్టంగానే చెబుతున్నాయి.

### సరిహద్దుల్లో నిఘా పెంపు..

ఎన్నికల నేపథ్యం దృష్ట్యా అక్రమ రవాణా పెరుగుతుందని అంచనా వేసిన ఎక్సైజ్ శాఖ గట్టిగా పర్యవేక్షణ ప్రారంభించింది. నల్లగొండ-వరంగల్ సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు,రాత్రి పూట ఫ్లయింగ్ స్క్వాడ్స్,బెల్ట్ షాపులపై స్పెషల్ డ్రైవ్,అక్రమ స్టాక్‌లపై సీక్రెట్ రైడ్స్ చేసేందుకు జిల్లా ఎక్సైజ్ శాఖ సమాయత్తం అవుతుంది.

### బార్లలో ఎన్నికల వాతావరణం..

బార్లు, రిసార్టులు, రెస్టారెంట్లలో కూడా ఎన్నికల చర్చలే హాట్ టాపిక్ మారుతున్నాయి.ఎవరు గెలుస్తారు?ఏ వర్గం ఏ అభ్యర్థిని మద్దతిస్తోంది? బెట్టింగ్ రేట్లు ఎంతకు వెళ్లాయి?ప్రచారం ఎక్కడ ఎలాంటి స్థాయిలో ఉంది?అన్నదే వినిపిస్తోంది.బార్ యజమానులు కూడా ఈ ఎన్నికల సీజన్‌ను 'వార్షిక అదృష్ట కాలం'గా భావించాల్సి న వ పరిస్థితి నెలకొన్నది. ఎన్నికల కారణంగా జరిగే అదనపు విక్రయాలు కోట్ల రూపాయల ఆదాయాన్ని తెచ్చి పెట్టనున్నాయన్నది ఎక్సైజ్ వర్గాల అంచనా.కొన్ని షాపులు డిసెంబర్ 17 వరకూ మూడు రెట్లు స్టాక్‌ను డిమాండ్ చేసినట్లు భద్ర వర్గాల సమాచారం.మొత్తం గాస్థానిక ఎన్నికలు తెర మీదకొస్తే రాజకీయ వేడి పెరుగుతుంది.ఆ వేడి ముందుగా తాకేది మద్యం షాపులనే.నేటి నుంచి ప్రారంభమైన షాపుల రద్దీ ఇదే చిత్రాన్ని స్పష్టంగా చూపిస్తోంది. డిసెంబర్ 17 వరకు ఈ ఎన్నికల కిక్కు కొనసాగడం ఖాయం.

# జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దాం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు**

**విద్యార్థులతో ప్రతిజ్ఞ**

**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు**




**ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 1(ప్రభాతవార్త)**

ఖమ్మం జిల్లాను ఎయిడ్స్/ హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశానుసారం డాక్టర్ డి.రామారావు అధ్యక్షతన స్థానిక యస్.ఆర్. బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.రామారావు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాను హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చాలని, ముఖ్యంగా యువత హెచ్ఐవి గురించి పూర్తిగా అవగాహన తెచ్చుకొని సమాజంలో అందరికీ హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అదే విధంగా హెచ్ఐవి బారిన పడిన వారి పట్ల వివక్షత చూపించకుండా వారికి జీవించే హక్కు ఉందని తెలుసుకొని వారికి సమాజం లో సముచిత స్థానం ఇవ్వాలని తెలియజేశారు. హెచ్ఐవి బారిన పడకుండా అందరూ భాధ్యతతో వ్యవహరించి హెచ్ఐవి గురించి తెలుసుకోవాలని ఈ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. అందరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకోవాలని, హెచ్ఐవి టెస్ట్ చేయించుకోవడానికి సిగ్గుపడవద్దని తెలియజేశారు. ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ప్రతి ప్రాథమిక,పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవి టెస్ట్ ఉచితంగా చేస్తారని పాజిటివ్ అయిన వ్యక్తులను ఏఆర్టీ సర్వీసెస్ కు అనుసంధానం చేస్తారని తెలియజేశారు. అనంతరం క్షయ నివారణ అధికారి డాక్టర్ వి.సుబ్బారావు మాట్లాడుతూ... తెలంగాణ స్టేట్ కంట్రోల్ సొసైటీ విధించిన లక్ష్యాలను అందుకోవడంలో ఖమ్మం జిల్లా ముదంజలో ఉందని తెలియజేశారు.అలాగే జిల్లాలో హెచ్ఐవి నిర్మూలల కొరకై జరుగుతున్న వివిధ ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థ ల కార్యక్రమాలను అందరికీ విపులంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో క్విజ్ కాంపిటీషన్లో విజేతగా నిలిచిన ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిని దేవిశ్రీ,ప్రసన్న ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి పై అవగాహన కరపత్రాలు పంచి హెచ్ఐవి పై అవగాహన కొరకు కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు.

ఖమ్మం జిల్లాలో హెచ్ఐవి నిర్మూలన, నియంత్రణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ప్రభుత్వ, స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుమాధవ్ రావు, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నరేందర్, డి సి హెచ్ ఎస్ డా.రాజశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.అరుణ దేవి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్, ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా. సునంద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చెంచురత్నం, డాక్టర్ మోహన్‌రావు, ఏఆర్టి సీనియర్ మెడికల్ ఆఫీసర్, డిఈఎంఓ సుబ్రహ్మణ్యం, హెచ్ ఈ అన్వర్, జిల్లా హెచ్ఐవి ప్రోగ్రాం మేనేజర్ ఎన్.స్వప్న మాధురి, సిబ్బంది మహమూద్ అలీ, రామకృష్ణ, ఏఆర్టి, ఐసిటీసీ, పిపిటీసిటి !! జి ఎస్ ఆర్ ఎస్ సిబ్బంది, క్రిస్టియన్ సర్వీసెస్ యూనిట్ ప్రతినిధి, సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధి, ఆశా పాజిటివ్ పీపుల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యన్.శంకర్,సి యస్ సి సిబ్బంది, జాగృతి సంస్థ మేనేజర్ హలీం, సిబ్బంది, జనవాణి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ప్రతాప్, సిబ్బంది, యస్ యస్ కె మేనేజర్ రామకృష్ణ, సిబ్బంది, లింక్ వర్కర్స్ డి ఆర్ పి శివ, సిబ్బంది, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది, మమత నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ప్రభుత్వ ఫిమేల్ కళాశాల విద్యార్థినులు, పులిపాటి ప్రసాద్ పారామెడికల్ కళాశాల విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు చాలా కీలకమైన బాధ్యతలు నిర్వహించాలని,ఎన్నికల నిర్వహణపై సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలన్నారు.తమ జోన్‌లో వచ్చే అన్ని పోలింగ్ స్టేషన్లపై పర్యవేక్షణ,ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు సరిగా జరుగుతున్నాయో లేదో పరిశీలించాల్సి న బాధ్యత జోనల్ అధికారులుపై ఉందన్నారు. పోలింగ్ స్టేషన్లో అన్ని మోలిక సదుపాయాలు ఉండే విధంగా చూడాలన్నారు.పోలింగ్ అధికారుల నియామకం, శిక్షణ, హాజరు వంటి విషయాలను తరచూ పర్యవేక్షిచాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లడుతూ ఎన్నికల సామగ్రి సరఫరా,బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, స్టేషనరీ వంటి అవసరమైన సామగ్రి పోలింగ్ సిబ్బందికి అందేలా పర్యవేక్షణ చేయాలన్నారు.ఎన్నికల నిబంధనలు ఉల్లంఘనకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, యం పి డి ఓ లు, జోనల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ప్రారంభోత్సావానికి తరలిరావాలి

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రాంతంలో నూతనంగా స్థాపించబడుతున్న చారిత్రా త్మక డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని, ఈ ప్రారంభోత్సవ కార్యక్ర మానికి తరలిరావాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. సోమవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం జిల్లాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ 2న జరిగే యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొంటుండగా రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, జిల్లా ఇన్ చార్జ్ మినిస్టర్ వాకిటి శ్రీహరి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరామ్ నాయక్, ఉమ్మడి జిల్లాల శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు కూనంనేని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని కూనంనేని తెలిపారు.

# ఎన్నికల నియమావళిని పాటించాలి

**: సిఐ రాఘవులు**

**నల్గొండ రూరల్ డిసెంబర్ 01, ప్రభాతవార్త** నల్గొండ మండలం చెన్నుగూడెం, దోమనపల్లి గ్రామాల్లో కాబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో నల్గొండ సిఐ రాఘవులు, ఎస్సై సయిదాబాబు గ్రామాన్ని సందర్శించారు. ఎలక్షన్ సమయంలో శాంతి భద్రతలు కాపాడాలని ప్రజలకు సూచనలు చేశారు. ఎవరూ డబ్బులు, మద్యం పంపిణీ చేయ కూడదని హెచ్చరికలు చేశారు. ఎలాంటి వివాదాలు, గొడవలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్వచ్ఛందంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామంలో ఎన్నికల వరకు పోలీసులు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించనున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సిఐ రాఘవులు, నల్గొండ రూరల్



ఎస్సై సైదా బాబు, కానిస్టేబుల్ శ్రీకాంత్, యాదయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు... .

# సాహిత్యం సమాజానికి దిక్సూచి కావాలి : వేముల

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 01**



నేటి సమాజంలో మానవతా విలువలను అవగాహన చేసుకునే విధంగా సాహిత్యం సమాజానికి దిక్సూచిగా మారాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ పరిధిలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో మట్టికవి బెల్లి యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య మహోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత చదువుతోపాటు సాహిత్య రంగంలో కూడా ముందుండాలని కేవలం ఫోన్లలోనే కాకుండా పుస్తకాలను చదివేటువంటి మంచి అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం సాహిత్య మహోత్సవం నిర్వాహకులను ఆయన అభినందించి సన్మానించారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించండి

**నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**



**చిట్యాల రూరల్, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ కోరారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శాంతి భద్రతా చర్యలపై గ్రామస్థులు, యువకులు, నాయకులకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాలను అత్యంత సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఓటరూ, గ్రామస్థులు, రాజకీయ పార్టీల నాయకులు నియమ నిబంధనలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్థులు జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకురాగానే, శరత్ చంద్ర పవర్ వెంటనే ప్రమాద ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రమాదాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలను త్వరితగతిన అమలు చేస్తామని, స్థానికుల భద్రత కోసం అవసరమైన సహకారం అందిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి సీఐ కైగూరి. నాగరాజు, చిట్యాల ఎస్సై మామిడి రవికుమార్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు దాఖలైన నామినేషన్ల జాబితా విడుదల

**చిట్యాల రూరల్, , ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు గాను సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు దాఖలైన నామినేషన్ల జాబితాను ఎన్నికల అధికారులు ఆదివారం విడుదల చేసినట్లు మండల రిటర్నింగ్ అధికారి, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మీ తెలిపారు. మండలంలోని 18 సర్పంచ్ స్థానాలకు 150 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, 180 వార్డు సభ్యుల స్థానాలకు 595 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన అనంతరం ఎన్నికల ఆర్వో అధికారులు సర్పంచ్ స్థానాలకు దాఖలైన 150 నామినేషన్లలో 123 నామినేషన్లు చెల్లుబాటు కాగా, 27 నామినేషన్లను పలు కారణాలతో తిరస్కరించారు. అలాగే 180 వార్డు సభ్యుల స్థానాలకు దాఖలైన 595 నామినేషన్లలో 559 నామినేషన్లు చెల్లుబాటు కాగా, 36 నామినేషన్లు ఎన్నికల అధికారులు తిరస్కరించారు. వీటిపై అప్పీళ్లను డిసెంబరు 1వ తేదీన స్వీకరించి, 2వ తేదీన పరిష్కరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు 3వ తేదీ తుది గడువు. పోటీలో మిగిలిన అభ్యర్థుల పేర్లతో కూడిన జాబితాను అదేరోజు వెల్లడిస్తారు. మండలంలోని 18 గ్రామపంచాయతీలకు మొదటి విడతలోనే ఎన్నికలు నిర్వహించనున్న విషయం తెలిసిందే. పోలింగ్ డిసెంబరు 11న నిర్వహిస్తారు. అదే రోజు మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు. ముగిసిన తొలిదశ నామినేషన్ల పర్వం.. సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి తొలి విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చివరి రోజైన శనివారం రాత్రి 11 వరకు కొనసాగింది. ఈ నెల 27 నుంచి శనివారం సాయంత్రం 5 గంటలకు ముగియాల్సి ఉండగా పలు గ్రామాల్లో నామినేషన్ దాఖలు చేసేందుకు సాయంత్రం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో 5 గంటల వరకు వచ్చిన వారందరికీ టోకెన్ ఇచ్చి గదిలోకి అనుమతిచ్చి రాత్రి 11 గంటల వరకు పత్రాలు స్వీకరించారు. సర్పంచులు, వార్డు సభ్యుల స్థానాలకు పార్టీల మద్దతుదారులు భారీ సంఖ్యలో దాఖలు చేశారు. చివరి రోజు సమర్పించిన నామినేషన్లకు సంబంధించి గుండ్రాంపల్లి, వెలిమినేడు, పెద్దకాపర్తి క్లస్టర్ లలో అర్ధరాత్రి వరకు కూడా రాష్ట్ర ఎన్నికల సంఘానికి పూర్తి సమాచారం అందలేదు. శనివారం ఒక్కరోజే సర్పంచి స్థానాలకు వందకు పైగా, వార్డు సభ్యుల స్థానాలకు ఐదు వందలకు పైగా నామినేషన్లు దాఖలైనాయి. దాఖలైన నామినేషన్లను అధికారులు పరిశీలించారు. సాంకేతికంగా చెల్లుబాటైన నామినేషన్ల జాబితాను ప్రకటించారు.

# మానవతా విలువలను బోధించే పవిత్ర గ్రంథం భగవద్గీ

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 01**




కురుక్షేత్ర యుద్ధభూమిలో శ్రీకృష్ణుడు అర్జునుడికి భగవద్గీతను వెల్లడించిన పవిత్ర రోజు అయినా మార్గశిర మాస శుక్లపక్ష ఏకాదశి రోజు గీతా జయంతిని సూచిస్తుంది. కాలాతీత జ్ఞానంతో నిండిన ఈ శక్తి మానవాళిని ధర్మం (ధర్మం), భక్తి మరియు నిస్వార్థ చర్య వైపు నడిపిస్తుంది.5000 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణుడు అర్జునుడికి వేద జ్ఞానం యొక్క సారాన్ని బోధిస్తూ, జీవిత అంతిమ లక్ష్యం గురించి అతనికి జ్ఞానోదయం చేసిన రోజు ఇది. ఇటువంటి రోజున ప్రతి ఒక్కరూ ఈ పవిత్రమైన గ్రంథాన్ని సేకరించి చదవడానికి ప్రయత్నించాలని సదుద్దేశంతో శ్రీకృష్ణ భక్తుడు పట్టణానికి చెందిన బొబ్బిలి మల్లేష్ భగవద్గీత ప్రచారణ కర్తగా స్టాల్ ను ఏర్పాటు చేసి ప్రజలకు భగవద్గీతను అందజేశారు. ప్రతి మనిషి జీవితంలో ఏర్పడేటువంటి చిన్న, పెద్ద అన్ని సమస్యలకు పరిష్కారం భగవద్గీతనే చూపిస్తుంది అని ఈ సందర్భంగా ఆయన భక్తులకు వివరించారు.

# నేరాలు-దారుణాలు

## యువకుడి మృతి పట్ల సర్వత్రా సంతాపం

**మృతికి కారణం అసంపూర్తిగా వదిలేసిన రోడ్డే...**

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 01** నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో భిక్షాటన చేసుకునే వారికి నిరుపేదలకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దైదనాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కాగా ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రతిరోజు వంటలు చేస్తున్నారు గుంటూరు ఈశ్వర్. వంటలు పూర్తయినాక వాటిని అన్నదాన శిబిరానికి తరలించి వడ్డన చేస్తూ తమ వంతుగా సేవ చేస్తున్న ఆయన కుమారుడు గుంటూరు అభిరామ్ (21) ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నల్లగొండ చౌరస్తా వద్ద ఉన్న పండ్ల బండి వద్ద పళ్ళు కొందామని వచ్చిన అభిరామ్ ను మృత్యువు డిసిఎం రూపంలో వచ్చి ఢీకొని తిరిగిరాని లోకాలకు పంపింది. నిత్యం పేదవారికి సేవ చేస్తూ అందరికీ నోట్లో నాలుకలా మెలిగిన అభిరామ్ మృతి పట్ల పట్టణ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంతోమంది అమాయకులు ఈ విధంగానే అసంపూర్తిగా వదిలేసిన రోడ్డుపై ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్ని జరిగినా ఇంకా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండి చర్యలు చేపట్టకపోవడం పట్ల సర్వత్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి ఈ రోడ్లను ఆక్రమించి దుకాణాలను ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకొని మళ్లీ ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలని కోరుతున్నారు. చెట్టు అంత కొడుకు మృతి చెందడంతో ఆ కుటుంబ దీన పరిస్థితి వర్ణనతీతం. కేవలం అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు విస్తరణ పనుల కారణంగానే యువకుడు మృతి చెందాడని, ఈ మధ్యకాలంలో ఇటువంటి ఎన్నో సంఘటనలు చోటు చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పట్టణ ప్రజలు. మంత్రిగారి మండలంలోనే ఇంతటి నిర్లక్ష్యమా అని వాపోయారు. ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి మరి...

# మాల ధరలకు అన్నదానం మహాభాగ్యం అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**దాతలను సన్మానించిన గురుస్వామి**



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 01** నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు అయ్యప్ప మాలదారులకు, ఆంజనేయ స్వామి మాల ధరలకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం బూరుగు సంతోష్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపడుతున్నారు. మాల ధరలకు అన్నప్రసాదం అందించే భాగ్యం కేవలం దీక్షకాల సమయంలోనే కలుగుతుంది కాబట్టి దాతలు ముందుకు వచ్చి ఈ చదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి అన్నారు. సోమవారం అన్నప్రసాద వితరణకు దాతృత్వం అందించిన గోదాల వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి వనజ దంపతులను ఆయన స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలతో సత్కరించి ఆశీస్సులు అందజేశారు. అన్నప్రసాద వితరణకు దాతృత్వ అందజేస్తున్న దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

# సర్పంచి వేతనం రూ.6500


**చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :**

ఉమ్మడి జిల్లాలో సర్పంచి పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ఆశావహులు తీవ్రంగా పోటీపడుతున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచికి వచ్చే గౌరవ వేతనంపై ఆసక్తి పెరుగుతోంది. ప్రస్తుతం సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనం రూ.6500 ఉంది. గతంలో రూ.5 వేలు ఉండగా దాన్ని గత ప్రభుత్వం రూ. 1500 పెంచింది. ఉపసర్పంచికి, వార్డు సభ్యులకు వేతనం అంటూ ఏమీ ఉండదు. సర్పంచి స్థానానికి పోటీచేసే వారి కనీస వయసు 21 సంవత్సరాలు ఉండాలి.

# అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణ దినోత్సవం

**కోదాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**

స్థానిక కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో సోమవారం "ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం" కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలుగజేయడం కోసం, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న వారికి సంఘీభావం తెలియజేయడానికి, వ్యాధి నివారణ, చికిత్స సంరక్షణ మొదలగు విషయాలపై అవగాహన కలగజేయడానికి ఈరోజు ప్రత్యేకమన్నారు. ముఖ్యవక్తగా పాల్గొన్న జంతుశాస్త్ర అధ్యాపకుడు షేక్ ముస్తఫా మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం



ఉద్యమించాలని, యువత దుర్ వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధులు నయం చేయలేని వంటివని ఆయన అన్నారు. అవగాహన కలగజేసి గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యాధిని నియంత్రించవచ్చునని, అలాగే సురక్షితమైన టెక్నిక్స్ పాటించడం ద్వారా, కలుషితమైన సూదులను నిషేధించడం ద్వారా, కలుషిత రక్తాన్ని ఆరోగ్యవంతులకు ఎక్కించకుండా ఉండడం ద్వారా కొంతవరకు దీన్ని అడ్డుకోవచ్చన్నారు. ఎయిడ్స్ రోగులను సమాజం నుండి వెలి వేయకుండా ఆదరించాలని ఆయన అన్నారు. ఎయిడ్స్ అంటురోగం కాదని, అంటించుకునే రోగమని, అందుకే ఎయిడ్స్ రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని యువత నిర్మించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి బలభీమారావు,ఎం. రత్నకుమారి, బి. రమేష్ బాబు, జి.రవి కిరణ్,జి. వెంకన్న,పి. తిరుమల, ఈ. నరసింహారెడ్డి, ఎన్. కె. ఆరిఫ్, ఆర్.చంద్రశేఖర్,ఎస్. వెంకటేశ్వర చారి,డి.ఎస్. రావు,ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎయిడ్స్ పై అవగాహన



**నడిగూడెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:**

స్థానిక కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జాతీయ సేవా పథక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయనాయక్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా స్థానిక పల్లె దవఖాన వైద్యులు డాక్టర్ హరినాథ్ హాజరై విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహనను కల్పించి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల దయతో ఉండాలని, ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించలేమని నివారణ మాత్రమే చేయగలమని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది కృష్ణమూర్తి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్ జాన్ పాషా, కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు ఉపేందర్, కృష్ణ , కొల్లు శ్రీనివాస్,శైలజ,మణి, నాగరాణి, వీరన్న,ఈశ్వర్ నగేష్,వెంకటేశ్వర్లు,రజిత, సుజాత ఆఫీసు సిబ్బంది రాములు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాల పరిశీలన



**మునగాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సోమవారం జనరల్ పరిశీలకులు జి. రవి నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియలు పకడ్బందీగా చూసుకోవాల్సిన బాధ్యత సిబ్బందిపైనే ఉందన్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల నిబంధనలను పాటించాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్,తాసిల్దార్ సరిత , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వైన్సు దుకాణాలు ప్రారంభం
## వ్యాపారులకు కలిసి వచ్చిన ఎన్నికలు

**నడిగూడెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**

నూతన మద్యం పాలసీ సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. 202527 రెండు సంవత్సరాల గాను జిల్లా వ్యాప్తంగా కొత్త వైన్స్ దుకాణాలు ప్రారంభమయ్యాయి. జిల్లాలో 93 వైన్సులను అక్టోబర్ 27న కలెక్టర్ల సమక్షంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. పాత వైన్స్ దుకాణాల యజమానులు వారం ముందు నుంచే స్టాకు ఖాళీ చేశారు. జిల్లాలో కొన్ని దుకాణాలు పాత షాపుల్లోనే కొనసాగుతుండగా కొన్నిచోట్ల కొత్త దుకాణాలను ప్రారంభించారు. కొత్తగా మద్యం దుకాణాలను ప్రారంభించిన వారికి గ్రామపంచాయతీ ఎన్నికలు కలిసి వచ్చాయి. వారి వ్యాపారము లాభాల బాటలో సాగనుంది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. డిసెంబర్ 17 వరకు మూడు విడతలుగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మద్యం దుకాణాలకు మంచి గిరాకీ కలుగుతుంది. సూర్యాపేట జిల్లాలో నాలుగు సర్కిళ్ల పరిధిలో 93 వైన్స్ దుకాణాలు ఉన్నాయి. సూర్యాపేట సర్కిల్లో 31 వైన్సులు, కోదాడలో 21, తుంగ తుర్తిలో 17, హుజూర్నగర్ సర్కిల్లో 24 వైన్స్ లు ఉన్నాయి. గత అక్టోబర్లో దరఖాస్తులను స్వీకరించి లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగింది. కొత్తగా మద్యం దుకాణాలను ప్రారంభించిన యజమానులు జోష్లో ఉన్నారు.

## ఏకగ్రీవం కానున్న మొల్లగూడం పంచాయతీ

**రాజాపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**

మొల్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు పూర్తిగా ఏకగ్రీవం కానున్నారు. ఆరు వార్డులకు గాను వార్డుకు ఒక్కరు చొప్పున ఆరుగురు మాత్రమే నామినేషన్లు దాఖలు చేసారు. దీంతో వార్డు సభ్యులు అందరూ ఏకగ్రీవం అయినట్లే. కాగా మూడవ తేదీ సాయంత్రం అధికారికంగా ప్రకటించనున్నారు. సర్పంచ్ స్థానాలకు ప్రభాకర్ రెడ్డి, బాలరాజు రెడ్డిలు నామినేషన్లు దాఖలు చేయగా మూడవ తేదీ ప్రభాకర్ రెడ్డి తన నామినేషన్ ను ఉపసంహరించుకోనున్నట్లు తెలిసింది. దీంతో బాలరాజ్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక, గ్రామపంచాయతీ ఏకగ్రీవ ఎన్నిక ఈనెల 3 వ, అధికారులు ప్రకటించనున్నారు.

## 145 నామినేషన్లు దాఖలు



**నడిగూడెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలంలో రెండో విడత నామినేషన్ల స్వీకరణలో భాగంగా మండలంలోని 16 గ్రామపంచాయతీల సర్పంచులకు, 148 వార్డు సభ్యుల స్థానాలకు రెండవ రోజైన సోమవారము 145 నామినేషన్లు దాఖలయ్యాయి. బృందావన పురంలో సర్పంచ్ కి రెండు నామినేషన్లు, వార్డు సభ్యులకు రెండు, చాకిరాలలో సర్పంచ్కి ఐదు నామినేషన్లు, వార్డులకు ఏడు నామినేషన్లు, పీకే పేటలో సర్పంచ్ కి మూడు నామినేషన్లు వార్డులకు రెండు నామినేషన్లు, ఈకే పేట తండాలో సర్పంచ్ కి మూడు నామినేషన్లు వార్డులకు ఒక నామినేషన్, చెన్నకేశవపురంలో సర్పంచ్ కు ఆరు నామినేషన్లు వార్డులకు ఒక నామినేషన్, కరివిరాల లో సర్పంచ్ కు మూడు నామినేషన్లు, కాగిత రామచం ద్రపురం గ్రామంలో సర్పంచ్ కు మూడు నామినేషన్లు, నడిగూడెంలో సర్పంచ్కు 11 నామినేషన్లు వార్డులకు 13 నామినేషన్లు, నారాయణపురంలో సర్పంచ్కు మూడు నామినేషన్లు, సిరిపురంలో సర్పంచ్ కు నాలుగు నామినేషన్లు, వార్డులకు నాలుగు నామినేషన్లు, శ్రీరంగాపురంలో సర్పంచ్ కు మూడు నామినేషన్లు వార్డులకు ఆరు నామినేషన్లు, రామాపురంలో సర్పంచ్ కు మూడు నామినేషన్లు, వార్డులకు రెండు నామినేషన్లు, రత్నవరంలో సర్పంచ్ కు మూడు నామినేషన్లు వార్డులకు 18 నామినేషన్లు, తెల్లబెల్లిలో సర్పంచికి ఏడు నామినేషన్లు వార్డులకు ఏడు నామినేషన్లు, వల్లపురంలో సర్పంచ్కు ఒక నామినేషన్ వార్డులకు 10 నామినేషన్లు, వేణుగోపాలపురం లో సర్పంచ్ కు రెండు నామినేషన్లు వార్డులకు 10 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎస్సై అజయ్ కుమార్, ఆరై గోపాలకృష్ణ తదితరులు పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వైభవంగా పీఎం శ్రీ పాఠశాలల ఇంట్రా మోరల్ టోర్నమెంట్

**తుర్కపల్లి, డిసెంబర్ 1 ప్రభాత వార్త**

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్, కాలేజీలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం పీఎం శ్రీ పాఠశాలల ఇంట్రా మోడల్ టోర్నమెంట్ను వైభవంగా ప్రారంభించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు.సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 1 రెండవ తేదీల్లో ఇట్టి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పాఠశాలల విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా వివిధ క్రీడల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పీఎం శ్రీ ఇన్చార్జ్ మల్లం చంద్రమౌళి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## నామినేషన్ కేంద్రాల పరిశీలన



**నడిగూడెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**

మండలంలోని చాకిరాల, నడిగూడెం గ్రామాలలోని గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సోమవారం జనరల్ పరిశీలకులు జి. రవి నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల నిబంధనలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, ఎంపీడీవో మల్సూర్ నాయక్, తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై అజయ్ కుమార్, ఆర్ఐ గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుండి టిడిపిలోకి చేరికలు...

**.. కోదాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో టీఆర్ఎస్ కు చెందిన 50 కుటుంబాలు సోమవారం కోదాడ టిడిపి మాజీ ఇంచార్జ్ ఒరుగంటి ప్రభాకర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. గ్రామానికి చెందిన చౌడం వెంకట్రామయ్య చౌదరి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరిన వారిని ఒరుగంటి ప్రభాకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వర్రావు, దొరకుంట గ్రామ శాఖ అధ్యక్షులు యాదయ్య, పిట్ల శోభన్ బాబు,ఉండ్రా నరేష్,పాపయ్య, గోవింద్ శ్రీనివాస్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**పెద్దవూర డిసెంబర్ 1 ప్రభాత వార్త**

ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రజలు నిర్వహించుకోవాలని ఎస్పి శరత్ చంద్రపవార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నావేషన్ సెంటర్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అభ్యర్థుల ఓటర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గ్రామాలలో ఓటర్లు ప్రజలు ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రచారాలు నిర్వహించుకోవాలని, వ్యక్తిగత దూషణలకు దిగవద్దని పట్టణాలలో ఉన్న కొంతమంది గ్రామాలకు వచ్చి లేనిపోని మాటలతో ఘర్షణలు పెట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాయకులు ఓటర్లు సంబంధిత పోలింగ్ అధికారులకు సహకరించాలని ఎన్నికల నియమావళి తూచా తప్పకుండా సమయపాలన పాటించాలని అన్నారు. ఎవరైనా గొడవలకు దారి తీసేటటువంటి చర్యలకు పాల్పడితే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు ఇచ్చినట్లయితే అక్కడికి వెళ్లి పక్షపాత ధోరణి లేకుండా వారిపై చర్యలు



తీసుకుంటామన్నారు ఎన్నికలలో గొడవలకు దిగి కేసులు అయినట్లయితే తరువాత చాలా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాజశేఖర్,రాజు, సీఐ శ్రీనివాస్ ఎస్సై ప్రసాద్, ఎంపీడీవో ఉమాదేవి, తహసిల్దార్ శ్రీదేవిలు పాల్గొన్నారు.

## బుద్ధవనములో ధ్యాన కార్యక్రమం

**నాగార్జునసాగర్,ప్రభాతవా డిసెంబర్,1**

:అంతర్జాతీయ పర్యాటక బౌద్ధ కేంద్రం బుద్ధ వనములో ప్రతి ఆదివారం ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుద్ధ వనం మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో దమ్మ నాగార్జున విపస్సన కేంద్రం వాలింటర్ల చే ఈ ధ్యాన శిక్షణ తరగతుల కార్యక్రమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 11: 30 నిమిషముల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి 3.30 నిమిషముల వరకు ధ్యాన తరగతులు నిర్వహిస్తామన్నారు.ధ్యానం చేసుకునేవారు కేటాయించిన సమయంలోపు ధ్యాన మందిరంలోకి చేరుకొని, ధ్యానం ముగిసేవరకు ఉండాలని, ఈ అవకాశాన్ని బుద్ధవనం సందర్శకులు



వినియోగించుకోవాలని వారు కోరారు.ధ్యాన మందిరంలో ధ్యాన కార్యక్రమం కొనసాగుతున్నంతసేపు సందర్శకులు, బుద్ధవనం లోని ఇతర ప్రదేశాలను, సందర్శించాలని, ధ్యానం జరిగే 30. నిమిషాలు మాత్రమే మహాస్తూపం లోనికి సందర్శకులను అనుమతించరని ఈవిషయంలో సందర్శకులు సహకరించాలని కోరారు.

## జర్నలిస్టుల మహా ధర్నాను విజయవంతం చేయాలి

**నాగార్జునసాగర్ ప్రభాతవా డిసెంబర్. 1**

జర్నలిస్టుల సమస్యలపై డిసెంబర్ 3వ తేదీన హైదరాబాదులోని సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే మహా ధర్నా కు జర్నలిస్టులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్య బీమా, ఇంటి స్థలాలు తదితర సమస్యలపై ప్రభుత్వం నిరక్ష్య వహిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన జర్నలిస్టుల సమస్యలు తీర్చలేదని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం



జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. డిసెంబర్ 3వ తేదీన జరిగే మహా ధర్నాకు జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాకాల నరసింహ, ప్రకాష్, రవి, రాజు, అప్పారావు, శ్యామ్, గోరంట్ల శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఎలాంటి తప్పులకు తావివ్వకూడదు

**పెద్దవూర డిసెంబర్ 1ప్రభాత వార్త**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు ఎలాంటి తప్పులకు తావివ్వకూడదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రం లోని నామినేషన్ క్లస్టర్ ను సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ తో కలిసి పరిశీలించి మాట్లాడారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలన్నారు. రెండవ విడత నామినేషన్‌ల ప్రక్రియ నుంచి ఫలితాలు ప్రకటించే వరకూ ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలన్నారు.. అభ్యర్థులు సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్‌లను తీసుకోకూడదన్నారు. ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా సమర్పించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు.మాస్టర్ ట్రైనర్లు ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి,తహసీల్దార్ శ్రీదేవి, ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి,ఏపీఓ విజయ్ కుమార్,తదితరులు వున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**త్రిపురారం ,డిసెంబర్ 1, ప్రభాతవార్త:.**



త్రిపురారం మండల కేంద్రంలోని పలువురు బారాస కు చెందిన సుమారు 20 కుటుంబాలు సోమవారం సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ ర్ రెడ్డిల సమక్షంలో పడిశేల శేఖర్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పడిశే ల మల్లయ్య, సైదులు, రామచంద్రు, ప్రసాద్, రవి, మంగమ్మ , రాములమ్మ, గిరి నవీన్ తదితరులకు పార్టీ కండు వలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచి ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు అ నుము ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, మార్తి భారత్ రెడ్డి, అనుము ల నర్సిరెడ్డి ,పి బి శ్రీనివాస్, నరసింహ తదితరులున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే బారాస లక్ష్యం

**త్రిపురారం, డిసెంబర్ 1. ప్రభాతవార్త:.**



కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పాటుపడే బారాసా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పాటుపడే బారాస అభ్యర్థులనే పంచాయతీ ఎన్నికల్లో గెలిపించాలని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ అన్నారు. మండలంలోని దుగ్గేపల్లి గ్రామంలో కంపా సాగర్ బారసా కంపా సాగర్ బారా స అభ్యర్థి బొల్లం పుష్పలత సైదయ్య నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అత్యధిక సర్పంచ్ స్థానాలను బారాస కైవసం చేసుకునేలా ముఖ్య నాయకులు, స్థానిక నాయకత్వం సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం దుగ్గే పల్లి గ్రామానికి చెందిన మేకల శంకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహి త సమాజం కొరకు కృషి చేయాలి

**త్రిపురారం, డిసెంబర్ 1. ప్రభాతవార్త :.**

మందులేమందుల్లే ని ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు అప్రమత్తతతో కూడిన అవగాహన అవసరమని మండల వైద్యాధికారి డాక్టర్ మాలోతు సంజయ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఎయిడ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజం కొరకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి వెంకయ్య, సూపర్వైజర్ కమలమ్మ, సిబ్బంది హైమావతి, ధనలక్ష్మి ్మ, లీలావతి, వెంకటమ్మ, జ్యోతి పుష్పలత తదితరులున్నారు.

## ఎన్నికల నియమా వాళి నిఎన్నికల పగడ్బందిగా అమలు చేయాలి.

**త్రిపురారం, డిసెంబర్1. ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 14న నిర్వహించనున్న రెండో విడత ఎన్నికల్లో శాంతి భద్రతలకు వి ఘాం కలగకుండా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని మిర్యాలగూడ డీఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి నామినేషన్ దాఖలు ప్రక్రియ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లు రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు అవసరమైన బందోబస్తు 100 మీటర్ల దూరంలోనే జనాలను ఉంచాలని పోలింగ్ కేంద్రంలోకి అభ్యర్థి ప్రతిపాదకులుపోలింగ్ కేంద్రంలోకి అభ్యర్థి ప్రతిపాదకు లను మాత్రమే అనుమతిం చాలని పోలీస్ శాఖ పరంగా తీసుకోవాల్సి న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధన లను తూ చా తప్పకుండా పాటించాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి సభలు,సమావేశాలు నిర్వహించరాదన్నారు.ఆయన వెంట స్థానిక ఎస్ ఐ క్రైగూ రి నరేష్, పంచాయితీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్ తదితరులున్నారు.

## ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం

**గుర్రంపోడు, ప్రభాతవార్త, డిసెంబరు 1**



:కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు. సోమ వారం గుర్రంపోడు మండలంలోని పాల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో గిరి శ్రీనివాస్ గౌడ్ తో పాటు సుమారు 10మంది కార్యకర్తలు టిఆర్ఎస్ లో చేరారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్ల శ్రీరాములు,నల్లనందు, పర్వత రెడ్డి, కొండ్రపల్లి గిరి, గట్టుపల్లి కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ కమిటీ సమావేశాలు నిర్వహించాలి

## ...మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం



చండూరు, 1డిసెంబర్, ప్రభాతవార్త:

మిషన్ వాత్సల్య పథకం అమలులో భాగంగా చండూరు పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో వార్డు స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతినెల మొదటి శుక్రవారం కమిటీ సమావేశాలను నిర్వహించాలని, అందులో భాగంగా కమిటీ యొక్క బాధ్యతలను తెలియజేశారు. ప్రధానంగా శిశు విక్రయాలు, అక్రమ దత్తత, బాలలపై లైంగిక వేధింపులు జరుగకుండా కృషి చేయాలన్నారు. కమిటీ సమావేశాలలో బాలల సమస్యలపై చర్చించి, సమస్యలు పరిష్కారం అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలల హక్కుల ఉల్లంఘనలు జరిగినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కుగానీ, 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. డిసిపియు ఐ.రాము మాట్లాడుతూ తల్లిదండ్రులు కోల్పోయిన 18 సంవత్సరాలలోపు బాలలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన బాలలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాలలకు స్పాన్సర్‌షిప్ ద్వారా ప్రతి నెల రూ. 4వేలు ఆర్థిక సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ, వార్డు ఆఫీసర్ బి.సాయిరాం, మెప్మా సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



కొండమల్లేపల్లి, 1డిసెంబర్, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డిఎంహెచ్ఓ ఉట్ల శ్రీనివాస్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించి, అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడారు. వారికి అందే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫ్రైడే డ్రై డేను నిర్వహించాలని, రోగులకు మందుల సరఫరాను సకాలంలో అందించాలని సిబ్బందికి సూచించారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా. ఉషారాణి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు అన్నప్రసాద వితరణ

కొండమల్లేపల్లి, 1డిసెంబర్, ప్రభాతవార్త:



కొండమల్లేపల్లిలోగల శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయం సన్నిధిలో సోమవారం హనుమాన్ స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాతలు అందుగుల ఏడుకొండలు ధనమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్ల అన్నదానం మిన్నఅని, స్వాములకు అన్నదాన కార్యకమ్రం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన శ్రీనివాస్‌యాదవ్, బత్తుల పరమేష్‌గురుస్వామి, హనుమంతు గురుస్వామి, స్వాములు చంద్రమౌళి, బట్టు నరేష్, రవి, సత్యనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, అయ్యస్వామి, లక్ష్మయ్య మేస్త్రీలతోపాటు తదితర హనుమాన్ స్వాములు, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చొప్పరివారిగూడెం గ్రామ సర్పంచ్‌గా జాల వెంకన్న ఏకగ్రీవ ఎన్నిక

చండూరు రూరల్, 1డిసెంబర్, ప్రభాతవార్త:



చండూరు మండలంలోగల చొప్పరివారి గూడెం గ్రామ సర్పంచ్‌గా జాల వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తనవంతుగా 18.16లక్షల రూపాయలను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఏకగ్రీవ ఎన్నికల సంప్రదాయాన్ని కొనసాగించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం...



చండూరు, 1డిసెంబర్, ప్రభాతవార్త:

రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు దంపతులు 2024 జనవరి నెల 1న ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో " నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ"



కార్యక్రమం సోమవారం గాంధీజీ విద్యాసంస్థలలో 24వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వీరందరికీ 2సంవత్సరాలు నిత్యావసర సరుకలు ఇస్తామని గతంలో చెప్పిన ప్రకారంగా 2025 డిసెంబర్‌వరకు 2సంవత్సరములు పూర్తయినది. కానీ ఈ 30మంది నిరుపేదలు ఇంకా కొంతకాలం తమకు నిత్యావసర సరుకులు ఇవ్వాలని ఫౌండేషన్ చైర్మన్ డా. శ్రీనివాసులును కోరగా, మరో 6నెలలు ఈ సరుకుల పంపిణీ అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్‌ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీతోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని అన్నారు. నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మేము ఇచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లలో ఆనందాన్ని చూడటమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. ఫౌండేషన్ పేదలపక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, పాలకూరి కిరణ్, ఆనంద్, నజీర్, వెంకటేశ్వర్లు, యాలాద్రి, కోటేష్, బోడ యాదయ్య, వెంకన్న, బోడ సాయిరామ్, ప్రేమ్‌కుమార్, ఋషిపాక యాదగిరి, ఆంజనేయులు, లింగస్వామి, చంద్రశేఖర్, గిరి, నాగరాజు, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ఈతచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

మంథని రూరల్ ప్రభాతవార్త :

మంథని మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సంతోష్ గౌడ్ అనే గీతకార్మికుడు ఆదివారం సాయంత్రం ఈత చెట్టు గీస్తుండగా ప్రమాదవశాత్తు నిచ్చెన జారీ క్రింద పడిపోవడంతో చెయ్యి విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాల పాలైన సంతోష్ గౌడ్ ను మంథని ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని రేని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈత చెట్టు గీస్తు ప్రమాదవశాత్తు క్రిందపడి తీవ్ర గాయాల పాలైన సంతోష్ గౌడ్ ను ప్రభుత్వం ఆదుకోవాలని మల్లేపల్లి గీత కార్మిక సంఘం నాయకులు వేడుకుంటున్నారు.




## మారయ్య కుటుంబానికి యాదయ్య ఆర్థిక సాయం



మర్రిగూడ 1డిసెంబర్ ప్రభాతవా

శివన్నగూడ గ్రామానికి చెందిన ఐతరాజు పెద్ద మారయ్య (వయసు..) ఈరోజు తెల్లవారుజామున 5:55 గంటలకు కన్నుమూశారు. మరణవార్త తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ అభ్యర్థి లోడే యాదయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.10,000/ ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా లోడే యాదయ్య మాట్లాడుతూ ఐతరాజు పెద్ద మారయ్య విశాల హృదయంతో, అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తిత్వం కలిగిన మంచి మనిషి అని స్మరించారు. మారయ్య కుటుంబానికి గ్రామ ప్రజలు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశిడి సురేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సంకబుడ్డి నరసింహ, మాజీ వార్డ్ మెంబర్ బోయిని యాదయ్య, బోయపల్లి శ్రీను, శిశుపాల్ రెడ్డి, బండి నరసింహ, బండి యాదయ్య, బర్ల కృష్ణయ్య, బర్ల శంకరయ్య, మాకాం గోపాల్, ఐతరాజు శ్రీను, గరకాల నర్సింహ, మాదగోని కృష్ణయ్య, మాదగోని శంకర్, వెంకటరెడ్డి, ప్రశాంత్, స్వామి, కృష్ణ, గిరి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేయాలి

మర్రిగూడ /మునుగోడు: 1 డిసెంబర్ ప్రభాతవారా



_బోయే సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గుర్రం జలంధర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని రాజీవ్ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జీడిమెట్ల జలంధర్, వార్డు అభ్యర్థి గుర్రం రవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం జలంధర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని, అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలపై భారం పెరిగిందని, గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని విమర్శించారు. గత రెండేళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ప్రజల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో రూపని నాగరాజు, గుర్రం వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల శ్రీను, పులేందర్, సైదులు, ఇద్దయ్యా, శ్రీను, జానీ తదితరులు పాల్గొన్నారు.

## మంథని లో గీతా జయంతి ఉత్సవం

మంథని ప్రభాతవార్త:

గీత జయంతిని పురస్కరించుకొని సోమవారం మంథని లో ఘనంగా హిందూ బంధువులు అందరి సమక్షంలో భగవద్గీత ఉత్సవం నిర్వహించారు. పలువురికి భగవద్గీతా పుస్తకములు అందించారు. మంథని లోని ప్రతి ఇంటికి భగవద్గీత చేరాలి అని సంకల్పం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా రావుల సతీష్ ప్రధాన కార్యదర్శి. బత్తుల సత్యనారాయణ. సత్సంగ ప్రముక. రాజమోళి గౌడ్. పాల్గొన్నారు

# తెలుగు అక్షర క్రమంలో అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

### నామినేషన్ పత్రంలో పేర్కొన్న పేరు ఆధారంగా

### 3వ తేదీన గుర్తుల కేటాయింపు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :** ఆరున్నరేళ్ల తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతుండటంతో పల్లెల్లో సందడి మొదలైంది. చిట్యాల మండలంలోని ఆరు క్లస్టర్లలో 29న నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా నిర్వహిస్తారు. మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన పూర్తయింది. డిసెంబరు 3వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. ఆ తర్వాత బరిలో నిలిచే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు తెలుగు అక్షర క్రమంలో ఉంటుంది. అభ్యర్థులు నామపత్రాల్లో వారి పేర్లను ఎలా పేర్కొంటారో అలానే తెలుగు అక్షరాల క్రమాన్ని గుర్తిస్తారు. కొందరు అభ్యర్థులు తమ ఇంటి పేరును ముందుగా, మరికొందరు చివరగా పేర్కొంటారు. ఏ పేరు ముందుగా ఉంటుందో దాని తెలుగు అక్షరం ఆధారంగా గుర్తులు కేటాయిస్తారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితం కావడంతో బరిలో నిలిచే అభ్యర్థులకు వివిధ రకాల గుర్తులను కేటాయించనున్నారు. గ్రామీణులకు తెలిసిన వాటినే కేటాయిస్తారు.

### సర్పంచికి గులాబీ రంగు బ్యాలెట్..

సర్పంచి ఎన్నిక నిర్వహణకు ఎన్నికల సంఘం 30 గుర్తులను కేటాయించింది. మరో గుర్తుగా నోటాను అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు ఎక్కువగా ఉంటే ప్రత్యేక బ్యాలెట్ ముద్రిస్తారు. సర్పంచి అభ్యర్థుల కోసం ఉంగరం, కత్తెర, బ్యాటు, ఫుట్ బాల్, లేడీపర్సు, టీవి రిమోట్, టూత్ పేస్టు, స్పానర్ (పాన) చెత్తడబ్బా, నల్లబోర్డు, బెండకాయ, కొబ్బరితోట, వజ్రం, బకెట్, డోర్ హ్యాండిల్, టీ జల్లెడ, చేతికర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీలైట్, బ్రష్, బ్యాట్స్ మ్యాన్, మనిషి, తెరచాప పడవ, బిస్కెట్, వేణువు, చైన్, చెప్పులు, గాలిబుడగ, క్రికెట్ స్టంప్స్ గుర్తులను కేటాయించారు. సర్పంచి ఎన్నికలకు సంబంధించిన గుర్తులను పింక్ రంగు బ్యాలెట్ పేపర్ పై ముద్రిస్తారు. ఆయా గ్రామాల్లో పోటీ చేసే సర్పంచి అభ్యర్థుల సంఖ్య ప్రకారం సిద్ధం చేసిన బ్యాలెట్ పేపర్లను పంపిస్తారు.

### వార్డు సభ్యులకు 20 గుర్తులు..

వార్డు సభ్యులకు ఎన్నికల సంఘం 20 గుర్తులు కేటాయించింది. నోటాతో కలిపి 21 గుర్తులు ఉంటాయి. ఇందులో గౌను, గ్యాస్ పొయ్యి, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, ఈల, కుండ, డిష్ యాంటినా, గరాటా, మూకుడు. ఐస్ క్రీం, గాజుగ్లాసు, పోస్టుడబ్బా, కవరు, హాకీ కర్ర బంతి, నెక్ టై, కటింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్తు స్తంభం, కెటిల్, నోటా గుర్తులు ఉన్నాయి. వార్డుసభ్యుల ఎన్ని కల గుర్తులను తెల్లరంగు బ్యాలెట్ పై ముద్రిస్తారు.


### పోటీదారులు నచ్చకపోతే.. నోటాకు అవకాశం...

పోటీదారులెవరూ నచ్చకపోతే నోటాకు ఓటు వేసే వెసులుబాటు కల్పించారు. శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లాగా బ్యాలెట్ యూనిట్లో చివరలో నోటా బటన్ ఉన్నట్లే.. సర్పంచి, వార్డు సభ్యుల బ్యాలెట్ పత్రాలలో చివరన నోటా ముద్రించనున్నారు.




## ఓటర్లకు ఎన్నికల సమాచారం కోసం టీపోల్ యాప్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు సులభంగా ఎన్నికల సమాచారం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీ పోల్ (టీఈ పీవోఎల్ఎల్) మొబైల్ యాప్ ను రూపొందించింది.. ఈ యాప్ ద్వారా జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, ఓటరు స్లిప్పులు, ఎన్నికల నిర్వహణలో ఫిర్యాదు చేయడానికి సాయపడుతుంది. గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోచ్చని అధికారులు సూచిస్తున్నారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరుతున్నారు. యాప్ పై ఓటర్లకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.




## ప్రత్యర్థులను పోటీ నుంచి తప్పించేందుకు విశ్వప్రయత్నాలు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికల్లో ఈ సారి అవకాశం వచ్చిందని, పోటీలో ఉండాలనుకుంటున్నానని.. ప్రత్యర్థులను తప్పించేందుకు కొందరు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. సూటిగా మాట్లాడితే వింటే బుజ్జగిస్తున్నారు.. లేదంటే బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇలా పలు ఒత్తిడులు గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల సర్పంచి, వార్డుల స్థానాల్లో రిజర్వేషన్లు అనుకూలంగా రావడంతో ఎలాగైనా గెలవాలని అభ్యర్థులు తాపత్రయ పడుతున్నారు. అందుకే ఆయా స్థానాల్లో గట్టి పోటీ లేకుండా చూసుకుంటున్నారు. వార్డు స్థానాల్లో సైతం పోటీ లేకుండా చూసుకునేందుకు తాయిలాలు, అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. తప్పుకుంటే సునాయాసంగా గెలిచే అవకాశాలు లేదా ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఎదుటివారిని ప్రాధేయపడుతూ ఒప్పించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో మద్దతిస్తాం..అండగా ఉంటామని వాగ్దానం సర్పంచి, ఉపసర్పంచిగా బరిలో నిలిచిన వారిని ఈసారి పోటీ నుంచి తప్పుకుంటే భవిష్యత్తులో వచ్చే అవకాశాలకు మద్దతు ఉంటుందని ప్రత్యర్థులు, ఆయా పార్టీల నాయకులు సైతం భరోసా కల్పిస్తున్నారు. ఇప్పుడు తప్పుకుంటే రానున్న ప్రాదేశిక ఎన్నికల్లో గెలిపించేందుకు బాధ్యత తీసుకుంటామని, ఈసారి మాత్రం పోటీ నుంచి తప్పుకోవాలని కోరుతున్నారు. అవసరమైతే డబ్బు ఖర్చు చేస్తామని కొందరు ఒప్పందం చేయించుకుంటున్నారు. నామపత్రాలు దాఖలు చేసిన అభ్యర్థులు, మద్దతుదారులతో కలిసి ఎవరు చెబితే వింటారో అక్కడికి వెళ్లి వారితో మాట్లాడి ఒప్పించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అధికార పార్టీలో ఎక్కువ మంది పోటీలో ఉండటంతో పోటీ నుంచి తప్పుకుని.. పార్టీ బలపర్చిన అభ్యర్థులకు మద్దతు ఇస్తే నామినేటెడ్ పదవులు ఇస్తామని, పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని నేతలు చెబుతున్నారని తెలుస్తోంది.

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న శబరిమల తంత్రి అరుణ్ కుమార్



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ I** కొలిచిన వారికి కొంగుబంగారం శబరిమల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ మాజీ తంత్రి అరుణ్ కుమార్ గురు స్వామి నలగొండ జిల్లా నార్కెట్పల్లి మండలంలోని చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ అభిషేకములు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం వారికి వేదాశీస్సులు, స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. వారి వెంట గడుసు శశిధర్ రెడ్డి, అయ్యప్ప భక్తులు గురుస్వాములు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మీరు కళ్ళు తెరవడానికి ఇంకా ఎంత మంది చనిపోవాలి...?

### అనేక ప్రమాదాలకు నిలవవుతున్న రోడ్డు మరమ్మతులు

### ఇక చేపట్టరా..... భాజపా

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ I** అనేక ప్రమాదాలకు నెలవుగా మారిన నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని నల్లగొండ చౌరస్తా వద్ద రోడ్డు విస్తరణ పనులను ఇంకా ఎప్పుడు పూర్తి చేస్తారని అధికారులను ప్రశ్నిస్తున్నారు పట్టణ ప్రజలు అని నార్కెట్పల్లి మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మేడ బోయిన శ్రీనివాస్ అన్నారు.ఆదివారం రోజు రాత్రి జరిగిన ప్రమాద స్థలాన్ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను అసంపూర్తిగా నిర్మించటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ఇటీవల కాలంలో పలువురు మరణించటం దురదృష్టకరం అన్నారు. ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో అభిరామ్ అనే యువకుడు మరణించారు,ఇంకా ఎంతమంది యువకులు చనిపోతే అధికారులు నాయకులు కళ్ళు తెరుస్తారు అని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గతంలో ఎన్నో సార్లు ప్రజాప్రతినిధులను అధికారులను కలసి రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్లు భవనాల శాఖా మంత్రిగా ఉండి కూడా సొంత మండలానికి చెందిన ప్రజల ప్రాణాలు పోతున్నా చోధ్యం చూస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు మేల్కొని రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని లేని యెడల అధికారులు నాయకులను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. రోడ్ విస్తరణ



పనులు పూర్తి కాకపోగా ఉన్న కొద్దిపాటి రోడ్డుపై నా పలువురు వ్యాపార సముదాయాల ముందు రోడ్డు ముందు వరకు రేకుల షెడ్లు వేసి రోడ్డును పూర్తిగా కబ్జా చేయడంతో నల్లగొండ నుండి హైదరాబాదు వెళ్లే వాహనాలకు అదే విధంగా సూర్యాపేట వెళ్లే వాహనాలకు కూడా ఇరుకైన రోడ్లు ఇబ్బంది కరంగా మారడంతో ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని దీనిపై అధికారులు తప్పక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబీసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్,మండల ఉపాధ్యక్షుడు నోముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి శ్రీకాంత్,సీనియర్ సిటిజన్ పాల్వాయి భాస్కర్ రావ్,సీనియర్ నాయకులు వడ్డెగోని రామలింగం,యువ నాయకులు ఏర్పుల పరమేష్,పాలకూర రమేష్,బొల్లెద్దు రామలింగం, పసునూరి సంపత్, ఉండ్రాతి అంజి,రావుల తిరుమలేష్ పాల్గొన్నారు.

## సత్తయ్యను పరామర్శించిన చిరుమర్తి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ I** మండలంలోని ఏపీ లింగోటం గ్రామ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ అభ్యర్థి గంధమల్ల నర్మదా నరసింహ తండ్రి గంధమల్ల సత్తయ్య అనారోగ్యం బారిన పడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సోమవారం ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా చిరుమర్తి లింగ స్పష్టం చేశారు, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## స్థానికులకే రేషన్ డీలర్ షిప్ ఇవ్వాలి

**చిట్యాల, డిసెంబర్ I, ప్రభాతవార్త** మున్సిపాలిటీలో ని నాలుగో రేషన్ షాపును నిబంధన ప్రకారం నోటీసు ఇచ్చి స్థానికులకు కేటాయించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు, తెలంగాణ మలిదేశ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ లు సోమవారం తహసిల్దార్ విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా స్థానికేతరులకు రేషన్ డీలర్ షిప్ ఇవ్వడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. నిబంధన ప్రకారం నోటిఫికేషన్ అందజేసి నూతన రేషన్ డీలర్ ను నియమించాలని డిమాండ్ చేశారు.



# బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన మంత్రి కోమటిరెడ్డి

.భివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి
.ఎల్లమ్మ గూడెం కిడ్నాప్ వ్యవహారం రాజకీయ డ్రామా
.మాజీ ఎమ్మెల్యే కంచర్లకు ఎన్నికల ముందు ఇలాంటివి చేయడం కొత్తేమీ కాదు
.తీన్మార్ మల్లన్న చిల్లర పంచాయతీలో జోక్యం
.ఆయన తీన్మార్ మల్లన్న కాదు మాయదారి మల్లన్న
.మంత్రి కోమటిరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ బీసీ నేతల హెచ్చరిక



**నల్గొండ టౌన్ డిసెంబర్ 01, ప్రభాతవార్త:** నల్లగొండ నియోజకవర్గంలో వివిధ పదవులలో బీసీలకు పెద్దపీట వేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిదేనని నల్లగొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురి బీసీ సంఘాల నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎక్కడ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశారు. గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థిని గ్రామాలలో మీరే అభ్యర్థిని ఎన్నుకొని గెలిపించుకోవాలని సూచిం చడం జరిగిందని తెలిపారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారే తప్ప ఇలాంటి చిల్లర పంచాయతీలో ఎన్నడు ఆయన చేసుకోరని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా నల్గొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి బీసీలకు పెద్దపీట వేస్తున్నాడని అన్నారు. వివిధ ఎన్నికలు, నామినేటెడ్ పోస్టులలో కూడా జనరల్ స్థానాలలో బీసీలకు అవకాశం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ గా గతంలో వెంకట్ నారాయణ గౌడ్ ను 2సార్లు మున్సిపల్ చైర్మన్ చేయడంతో పాటు రాష్ట్ర మున్సిపల్ చాంబర్ అధ్యక్షునిగా నియమించడం జరిగిందని తెలిపారు. తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెంలో మామిడి యాదగిరి కిడ్నాప్ వ్యవహారం రాజకీయ డ్రామా అని ఎద్దేవ చేశారు . ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి ఇలాంటివి చేయడం కొత్తేని కాదని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను గెలిపించడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. మంత్రి ఆదేశాల మేరకు తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఇక్కడ ప్రతి కార్యకర్త పని చేయడం జరిగిందని తెలిపారు. చిల్లర పంచాయతీలలో తీన్మార్ మల్లన్న జోక్యం చేసుకొని మంత్రిపై ఆరోపణ చేయడం తగదన్నారు. బీసీల పక్షాన తీన్మార్ మల్లన్న పోరాడితే తామంతా తప్పకుండా మద్దతుగా ఉంటామని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మాట్లాడుతూ.. తిప్పర్తి మండలం ఎల్లమ్మగూడెం గ్రామంలో ఎలాంటి కిడ్నాప్ జరగలేదని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి సందీప్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నాడని అన్నారు. బీసీలను ఆయన ఎన్నడు కించపరిచిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. గ్రామంలో అన్ని వర్గాలను కలుపుకుపోతూ సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని అన్నారు. గ్రామస్తులంతా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి ముందుకు రాగా బిఆర్ఎస్ నాయకులు గ్రామంలో బీసీ నాయకుడిని కిడ్నాప్ చేశారని రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. దీనికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా వంత పాడడం సరైన విధానం కాదన్నారు. ఈ విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అనవసరంగా ఆరోపణ చేస్తున్నారని విమర్శించారు.నల్లగొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య మాట్లాడుతూ.. ఎల్లమ్మ గూడెంలో కిడ్నాప్ వ్యవహారంతో కాంగ్రెస్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ విషయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ముందుండి గెలిపించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఆయన తీన్మార్ మల్లన్న కాదని మాయదారి మల్లన్నని అభివర్ణించారు. నిరంతరం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే ఇక సహించేది లేదన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ బిసి సంఘాల నేతలు జూలకంటి శ్రీనివాస్, ప్రదీప్ నాయక్, జేరిపోతుల భాస్కర్, వజ్జ రమేష్ యాదవ్, అల్లి సుభాష్ యాదవ్, ఇటికాల శ్రీనివాస్, పిల్లి రమేష్ యాదవ్, గోగుల గణేష్ యాదవ్, గోవర్ధన్ గౌడ్, బొడ్డుపల్లి రాజేష్, బోనగిరి ప్రభాకర్, పాలకూరి శ్రీధర్, బొరిగం రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్కంఠకు తెరదించిన నాయకులు

బి ఆర్ ఎస్ లో చేరిన దూదిమెట్ల...
నేటి నుండి మరింతగా వేడెక్కనున్న రాజకీయం..





**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 01** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ కి అధికార పార్టీ అభ్యర్థిగా ఎవరిని ఖరారు చేస్తారు అన్న ఉత్కంఠకు నాయకులు తెరదించారు. అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం ప్రకటించకపోవడంతో ఆ పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు సర్పంచి పదవికి నామి నేషన్ దాఖలు చేయగా ఎవరిని పార్టీ బలపరుస్తుంది అన్న విషయం పై సర్వత్ర ఉత్కంఠ నెలకొన్నది. గత మూడు నాలుగు రోజుల నుండి ఎటువంటి స్పష్టత రాకపోవడంతో ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న నార్కట్పల్లి మాజీ జెడ్పిటిసి మాజీ సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ సోమవారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆహ్వానం మేరకు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. దీంతో అటు నాయకుల్లో ఇటు ప్రజల్లో నెలకొన్న ఉత్కంఠ కు తెరదించినట్లయ్యింది. నార్కట్ పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నార్కట్ పల్లి మాజీ జెడ్పిటీసీ, మాజీ సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా దూదిమెట్ల సత్తయ్య అభ్యర్థిత్వాన్ని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి అధికారికంగా ప్రకటిస్తూ అభినందనలు తెలియజేశారు. ఆయనతోపాటు నార్కట్ పల్లి మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేసి సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచిం చారు. ఎంతో కాలంగా ప్రజల ప్రజల మన్ననలు పొందుతున్న నాయకుడు బి ఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించ బడడంతో సర్వత్ర ఆనందోత్సాహాలు వెల్లి విరిసాయి. నూతన ఉత్సాహంతో కార్యకర్తలు నాయకులు ప్రచారానికి సిద్ధమవుతున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దోసపార్టీ విష్ణుమూర్తి, మాజీ ఎంపీటీసీ దుబ్బాక పావని శ్రీధర్,మేకల రాజిరెడ్డి, పార్టీ శ్రేణులు నూతనంగా పార్టీలో చేరిన నాయకులు ఆయా నాయకుల అభిమానులు పాల్గొన్నారు.




# ఎయిడ్స్ ఫ్రీ నల్గొండ మన లక్ష్యం

**నల్గొండ టౌన్ డిసెంబర్ 01, ప్రభాతవార్త:**



నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల(అటానమస్) అధ్వర్యంలో సోమవారం యన్ యస్ యస్ యూనిట్స్ జువాలజి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటి వైద్యులు, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్, నల్గొండ ఐ ర్ సి ఎస్ వైస్ ప్రెసిడెంట్ విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. అవసర పరిస్థితులలో రక్తమార్పిడి, సిరంజీలు మరియు పచ్చబొట్లకు వాడే నిడిల్స్ విషయంలో సురక్షిత పద్ధతులను పాటిస్తూ విశృంఖల శృంగారానికి దూరంగా ఉండాలని అని హెచ్ఐవి /ఎయిడ్స్ పేషెంట్స్ ను దయతో చూడాలని మానవతా హృదయముతో మెలగాలని, అవగాహనతో ఎయిడ్స్ ను నివారించ వచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో యన్ యస్ యస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్, యమ్ వెంకట రెడ్డి, యన్ కోటయ్య, కె. శివరాణి, డాక్టర్ ఏ.మల్లేశం, డాక్టర్ బి.అనిల్ కుమార్, యమ్ సావిత్రి, డాక్టర్ వెల్దండి శ్రీధర్, డాక్టర్ జ్యోస్న బోధన మరియు బోధనేతర సిబ్బంది యన్ యస్ యస్ వాలంటీర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో నీకెదురుండదు.. పోటీ చెయ్..!

**చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :** గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి జోరందుకుంది. చాలా మంది ఇతరుల మాటలు విని, రాజకీయాలపై ఆసక్తి, అవగాహన లేకపోయినా నామినేషన్లు వేసి ఎన్నికల బరిలో దిగిన అభ్యర్థులు సంఖ్య ఎక్కువ పెరుగుతుంది. కొంతమంది ఏమీ తెలియని వాళ్లని కొందరు ఉసిగొల్పుతున్నారు. నీకు ఊరిలో మంచి పేరుందని కొందరు, నీవు నీవు పోటీ చేస్తే ఎదురుండదని ఇంకొందరు, ప్రత్యర్థిని ఎదుర్కొనే సత్తా నీకే ఉందని చాలామంది రెచ్చగొడుతున్నారు. నీవు పోటీ చెయ్.. నీవెంటే ఉంటామంటూ నమ్మ బలుకుతున్నారు. వీరు ఎన్నికల బరిలో దిగి ఆర్థికంగా నష్టపోతున్నారు. రాజకీయ లెక్కలు, కుల సంఘాల నిర్ణయాలు తెలియక చాలామంది నామినేషన్లు వేశారు. ఇలా పోటీచేసే గతంలో చాలామంది నష్టపోగా.. ప్రస్తుతం అదే తీరు కొనసాగుతుండటం గమనార్హం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇది సర్వసాధారణంగా మారింది.

# బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 1**



నల్లగొండ జిల్లాలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించి ముఖ్యంగా దివ్యాంగులకు కూడా దీని బారిన పడకుండా అవగాహన కల్పించిన నార్కెట్పల్లి మండలానికి చెందిన అక్షర కిరణం స్వచ్ఛంద సొసైటీ నిర్వాహకులు మేదరి కిరణ్ కు సోమవారం సందర్భంగా డిఎంహెచ్వో మరియు ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డును అందించారు. మేదరి కిరణ్ దివ్యాంగుల ఆశ్రమం నడిపిస్తూ అదేవిధంగా సమాజంలో ఎవరు కూడా భయంకరమైన ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా అవగాహన కల్పించడానికి ఎంతో కృషి చేశారని డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్ అభినందించారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింతగా పెంచిందని మున్ముందు ఈ సేవ కార్యక్రమంలో మరింతగా కృషి చేస్తానని ఈ సందర్భంగా కిరణ్ అన్నారు.

## నర్సింగ్ విద్యార్థులు నైపుణ్యంతో కూడిన సంరక్షణను అందించాలి

**బీబీనగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

నర్సులు రోగుల పట్ల సానుభూతితో నైపుణ్యంతో కూడిన సంరక్షణ ను అందించాలని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమిత అగర్వాల్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లోని ఎయిమ్స్ ఆసుపత్రిలో బీఎస్సీ ఆనర్స్ నర్సింగ్ 2025 బ్యాచ్ కోసం ప్రమాణ స్వీకారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ నమిత అగర్వాల్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు రోగుల జీవితాలను సౌకర్యవంతంగా మార్చడంపై దృష్టి పెట్టడానికి ప్రేరేపించే విధంగా మాట్లాడారు. నాగపూర్ ఎయిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రజిని పీటర్ మాట్లాడుతూ నర్సులు పోషించాల్సిన అనేక పాత్రలను, ఆరోగ్య సంరక్షణలో విద్యార్థులు తీసుకోవాల్సిన, అనుసరించాల్సిన అంశాలను తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ డీన్



అకాడమిక్స్ నితిన్ జాన్ మాట్లాడుతూ రోగుల సంక్షేమానికి నర్సింగ్ విద్యార్థులు తమను తాము అంకితం చేసుకోవాలని అన్నారు. మెడికల్ సూపరింటెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నర్సులుగా తమ పాత్రలో స్వచ్ఛత నిస్వార్థ సేవపై దృష్టి పెట్టాలని అన్నారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.లత నేతృత్వంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ జె సన్ జోసెఫ్ ధన్యవాదాలు కార్యక్రమాన్ని ముగించారు ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ... ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించి దానిని ఎలా నివారించాలో సూచనలు చేశారు అలాగే వాస్తవాలను వ్యాప్తి చేద్దాం, హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి మద్దతు ఇద్దాం మరియు ప్రపంచవ్యాప్తంగా మెరుగైన పరీక్షలు చికిత్స ప్రావ్యత కోసం ముందుకు సాగుదాం, ఎయిడ్స్ బారిన పడి ఉంటే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ మందులు తప్పకుండా వాడాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుంధతి, ఫార్మసిస్ట్ ప్రదీప్, ల్యాబ్ టెక్నీషియన్ పద్మ, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్ బాబు, జానకి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ ప్రజావేది



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అదనపు జిల్లా గ్రామీణభివృద్ధి జి.సురేష్ అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి.సురేష్ వ్యవహరించారు, అనంతరం వారు మాట్లాడుతూ 2024 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మండలంలో జరిగిన సుమారు నాలుగు కోట్ల పనులకు రెండు కోట్ల యాభై లక్షల వేతనాలను మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కోటి యాభై లక్షల మెటీరియల్ సంబంధించిన పూర్తి రికార్డులను గత పది రోజులుగా సోషల్ ఆడిట్ బృందాలు గ్రామస్థాయిలో తనిఖీ చేసి పూర్తి నివేదికను ప్రజావేదికలో చర్చించడం జరిగింది. చేసిన పనుల విషయంలోనూ ఖర్చు చేసిన మొత్తంలో ఎలాంటి తేడాలు లేకపోవడం గతంలో జరిగిన ఆడిట్ తో పోల్చితే ఈసారి మెరుగైన పనితీరు కనబడటం పట్ల సిబ్బందిని అభినందించినట్లు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఎంపీ ఓ కృష్ణమూర్తి, వీరమల్లు, ఆదిత్య వర్ధన్, అంజా గౌడ్, నరసయ్య, క్రిష్టయ్య, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి చేరికలు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01, ప్రభాత వార్త:**



మండల పరిధిలోని హైదరాపూర్ గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 20 మందిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ జిల్లా అధ్యక్షులు మరి నర్సింహారెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, పడమటి భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సమస్యలను పరిష్కరించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01, ప్రభాత వార్త:**



భూభారతి, గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఆర్జీలు పెండింగ్ లో ఉంటే వెంటనే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూభారతిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నీ పరిశీలించి ఆయా మాడ్యూల్స్ లో వచ్చిన దరఖాస్తులు ఎన్ని, సాదా బైనామా ఆర్జీలలో ఎన్ని ఆమోదం పొందాయని ఎన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని, పి ఓ టి భూములకు సంబంధించిన దరఖాస్తులు ఎన్ని తదితర వివరాలను కలెక్టర్ హనుమంతరావు అడిగి తెలుసుకున్నారు, క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన జరిపి అర్హులుగా నిర్ధారణ అయిన వారి దరఖాస్తులను వెంటనే ఆమోదించాలని ఆదేశించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

**జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 1 (ప్రభాత వార్త):**


"అడ్డంకులను అధిగమిద్దాం ఎయిడ్స్ ప్రతిస్పందనను మారుద్దాం" అనే నినాదంతో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్వపల్లి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేశ్ నాయక్ మాట్లాడుతూ, ఎయిడ్స్ అంటుకునే వ్యాధి కాదని, అసురక్షిత లైంగిక సంబంధాలు మరియు రక్త మార్పిడి ద్వారా వ్యాపిస్తుందన్నారు. ఎయిడ్స్ బాధితులను ద్వేషించకుండా వారికి మద్దతు ఇవ్వాలని సూచించారు. ఎచ్ ఐ వీ బారిన పడిన వారు ఏఆర్టీ చికిత్సతో ఆరోగ్యంగా మరియు దీర్ఘకాలం జీవించవచ్చని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆరోగ్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు నిరంతరం కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, సూపర్వైజర్ లలిత, నర్సింగ్ అధికారులు సునీత, మాధవి, చొక్కయ్య, అనూష, శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.






## సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి మృతి

**బీబీనగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**



మండలంలోని అన్నం పట్ల గ్రామానికి చెందిన సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, సిఐటియు మండల కన్వీనర్, జిల్లా కమిటీ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి సోమవారం ఉదయం గుండెనొప్పితో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చెన్నారెడ్డి దేవేందర్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. దేవేందర్ రెడ్డి మరణం కార్మిక ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. రెడ్డి కుటుంబానికి సానుభూతి తెలిపారు. పలువురు సిపిఎం సిఐటియు నాయకులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**గుండాల డిసెంబరు 1(ప్రభాతవార్త:**

మండలంలోని మాసాన్ పల్లి గ్రామానికి చెందిన పాలడుగు సాయి (24) ఉప్పల్ శాంతినగర్ లో డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక సమస్యతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను పిఎస్ఆర్ చారిటీ చైర్మన్ పంగా సతీష్ రెడ్డి పరామర్శించి, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో యెలిపెద్ది వెంకట్ రెడ్డి, అట్ల రంజిత్ రెడ్డి, చంద్రగిరి యాదగిరి, ఆలకుంట్ల రాజు, పాలడుగు ఎల్లేష్, మెండే గుజ్జుల నరేష్, మహంకాళి రవి, పాలడుగు దేవా, పాలడుగు ఎల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కందాడి దేవేందర్ రెడ్డి మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

**బీబీనగర్, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

:సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కందాడి దేవేందర్ రెడ్డి అకాల మృతికి సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ జోహార్లు తెలియజేస్తూ సంతాపాన్ని ప్రకటిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి . జహంగీర్ తెలియజేశారు. సోమవారం మండల పరిధిలోని అన్నంపట్ల గ్రామంలో మృతిచెందిన సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి భౌతిక కాయానికి సిపిఎం మండల కమిటీ, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఎర్రజెండా కప్పి ఘనమైన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ కామ్రేడ్ కందాడి దేవేందర్ రెడ్డి సిపిఎం, సిఐటియు నాయకుడిగా అనేక ప్రజా ఉద్యమాలలో ముందుండి పని చేశారని అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలోని బాంబినో కంపనీ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా, స్టెర్లింగ్ స్టోనెక్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇతర కంపనీ కార్మికుల సమస్యలపై, కార్మిక చట్టాలను అమలు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, నివాస ప్రాంతాల్లో కార్మికుల సరైన వసతులు కల్పించాలని అనేక సమరశీల ఉద్యమాలు నడిపిన దాంట్లో వారి పాత్ర గొప్పదని అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలో వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వచ్చిన ప్రతి పేదవారికి ఇండ్లు, ఇళ్ల స్థలాల కావాలని జరిగిన పోరాటంలో వారి పాత్ర గొప్పదని అందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. వారి అకాల మృతి ఈ ప్రాంత ప్రజా ఉద్యమాలకు, కార్మిక వర్గానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి కామ్రేడ్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బట్టుపల్లి అనురాధ, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, ఐలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొల్లెపల్లి కుమార్, మామిడి వెంకట్ రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొట్ట యాదమ్మ, యుటిఎఫ్ జిల్లా నాయకులు సిలువేరు మహేష్, ఐలు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్, సిపిఎం మండల నాయకులు బండారి శ్రీరాములు, ఓవల్దాసు హరికృష్ణ , మునీశ్వర్ రెడ్డి, అంజయ్య, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

మిర్యాలగూడ, డిసెంబరు 1. ప్రభాతవార్త:.




గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా గత నెల 30 నుండి వరకు స్వీకరించనున్న దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు రిటర్నింగ్ అధికారులు వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ చేసిన ఏర్పాట్లను హెల్ప్ దేస్ కు ఎన్నికల నోటి కేషన్, పంచాయతీల రిజర్వేషన్ సర్జరీ రావాలని ఎంపీడీవో అలివేలు మంగమ్మ ను అడిగి తెలుసుకున్నారు.



క్లస్టర్ పరది లో ఇప్పటివరకు వచ్చిన నామినేషన్లు, నామినేషన్లు వేసి ఎందుకు వచ్చిన అభ్యర్థులకు హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న సమాచారం, నామినేషన్ పత్రాలతో జతపరచవలసిన ధృవపత్రాలు, ఫ్లెక్సీ బ్యానర్ తదితర అంశాలన్నింటిని ఆమె పరిశీలించారు. సమర్పించిన నామినేషన్లు అన్నింటిని ఎప్పటికప్పుడు స్కాన్ చేయడం, రిజిస్టర్ లో నమోదు చేయడంతో పాటు నామినేషన్ వివరాలను సకాలంలో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి పంపించడం, టీ పోల్ లో అప్లోడ్ చేయడం లో ఎలాంటి ఎలాంటిజాప్యం లేకుండా చూడాలన్నారు. నామినేషన్ స్వీకరించే గదిలో డిజిటల్ క్లాక్, 100 మీటర్ల పరిధిలో బందోబస్తు, ఓటర్ జాబితా ప్రచురణచి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలేపాటి, ఎంపీ ఓ, రిటర్నింగ్ అధికారి తదితరులున్నారు.

## కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నుండి 100 మంది సిపిఎం లో చేరిక

మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలంల ఆలగడప గ్రామంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్ కు చెందిన 100 మంది సోమవారం రాత్రి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సిపిఎం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం పార్టీకి పేద ప్రజలు అండగా నిలవాలని కోరారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం రాజులేని పోరాటాలు చేస్తుందన్నారు. సిపిఎం పార్టీ సిద్ధాంతాలను యువత మహిళలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజా మానవాళికి ఎర్రజెండనే ప్రత్యామ్యామని యువకులు చైతన్యవంతులై సిపిఎం పార్టీని బలపరచాలని కోరారు. సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరా... ఆలేటి బిందు పేద ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ



సిద్ధాంతాలను నచ్చి తనతోపాటు తన కుటుంబం బంధువులు గ్రామంలోని యువకులు మహిళలు వందమందికి పైగా సిపిఎం పార్టీలో చేరినట్లు బీటెక్ చదివిన విద్యార్థి ఆలేటి బిందు తెలిపారు. ఆలగడప గ్రామ సర్పంచిగా తాను బరిలో నిలుస్తున్నానని, ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఆమె తో పాటు పూసపాటి నాగేందర్, పెద్ద పంగ మహేష్, మంద మహేష్, ఇంద్రపల్లి మధు, మీసాల వినోద్, యారం నాగరాజు మరి కొంతమంది చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టిం రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ లో పలువురి చేరిక

వేములపల్లి, డిసెంబర్ 1ప్రభాతవార్త



:మండలంలోని మొల్కపట్నం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాదూరి కిరణ్ రెడ్డి, జిల్లా నాయకులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, రెమడాల కర్ణాకర్, పెరిలి నగేష్, బారి పాండు, బొమ్మగాని హరికృష్ణ ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు తెలియజేశారు. గ్రామానికి చెందిన సోమనబోయిన సైదులు, రెమడాల సతీష్, ఈట నాగేందర్, ఈట జగదీష్, యల్లబోయిన లింగయ్య తదితరులు చేరగా పార్టీ కండువలు కప్పి వారిని ఆహ్వానించారు. పార్టీలో చేరిన కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల వెంకటరెడ్డి, బొడ్డు జానకి రాములు, రాచూరి వెంకన్న, కొమ్మనబోయిన ఆంజనేయులు, బొమ్మగాని జానకి రాములు, మోసాల సాయి, జేరిపోతుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు యాదవ్ కు ఘన సన్మానం

మిర్యాలగూడ డిసెంబర్ 1 ప్రభాతవార్త

జాతీయ అవార్డు గ్రహీత పుట్ల నాగేశ్వరరావు యాదవ్ ను మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా



సన్మానించారు. ఇటీవల పత్రిక రంగంలో చేసిన సేవలకు గాను జాతీయ అవార్డు పొందిన మిర్యాలగూడ పట్టణానికి పుట్ల నాగేశ్వర్ రావు యాదవ్ కు,తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, సెక్రటరీ భోగవెల్లి వెంకటరమణ చౌదరి(బాబి) లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫొటో గ్రాఫర్ గా నాగేశ్వర్ రావు యాదవ్ పత్రిక రంగంలో ప్రవేశించి జాతీయ స్థాయి అవార్డ్ స్వీకరిం చి స్థాయికి చేరుకోవడం హర్షనీయమన్నారు. భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదిగి మరిన్ని అవార్డులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, మిల్లర్స్ మేనేజర్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు నూతన జిల్లా కమిటీ ఎన్నిజిల్లా అధ్యక్షునిగా ఎగమంటి ఎల్లారెడ్డి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : సిరిసిల్ల సిఐటియు జిల్లా అధ్యక్షుడిగా ఎగమంటి ఎల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా కోడం రమణ,జిల్లా ఉపాధ్యక్షులుగా మూషం రమేష్ , గుర్రం అశోక్ , గురజాల శ్రీధర్ , సూరం పద్మ , జిల్లా సహాయ కార్యదర్శులుగా అన్నల్దాస్ గణేష్ , రమేష్ చంద్ర , గీస బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులుగా నక్క దేవదాస్ , సిరిమల్ల సత్యం , ఎలిగేటి రాజశేఖర్ , మల్యాల నర్సయ్య , బూర శ్రీనివాస్ , బదవేణి మంజుల , సావన పెల్లి రాములు , మాసం సురేష్ , దాసరి రూప , గట్ల స్వప్న , బెజుగం సురేష్ , జిందం కమలాకర్ , కవిత , కాసారపు శంకర్ , సావన పేల్లి శీను , కుమ్మరి కుంట కిషన్ , కుడిక్యాల కనకయ్య , సావన పెల్లి ప్రభాకర్ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలపై నిరంతరం పోరాడుతూ పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# రెండో రోజు జోరుగా నామినేషన్ల పర్వం

-తుంగపహాడ్‌లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ఘనస్వాగతం





మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త



గ్రామపంచాయతీల ఎన్నికల్లో భాగంగా నామినేషన్ ప్రక్రియలో రెండో రోజు సోమవారం మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బెడుదురి వెంకట్‌రెడ్డి నామినేషన్ పత్రాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌లతో కలిసి అందజేశారు. అనంతరం స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేసినామినేషన్ పత్రాలను తీసుకొని ర్యాలీగా వెళ్లి తుంగపహాడ్ గ్రామపంచాయతీ కస్టర్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి వీరయ్యకు నామినేషన్ సమర్పించారు. ఎమ్మెల్సీలకు భారీగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్లలింగయ్యయాదవ్, నాయకులు లావూడి బలరాంనాయక్, మచ్చ





వెంకన్న, రెమడాల శ్రీను, చెన్నారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మధుసూదన్,ధనలక్ష్మి, మంగమ్మ, విజయ, ప్రమీల, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామపంచాయతీస్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా జక్కుల జక్కల రమణమ్మయల్లయ్యయాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌గా అభ్యర్థిగా జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి నామినేషన్ పత్రాన్ని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి రాములుతో కలిసి దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, వస్కుల రవి, మహబూబ్‌అలీ, వెంకటయ్య, గాయం రజిత, అరుంధతి, రామకృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు. తక్కెళ్లపాడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రాజేశ్వరి నామినేషన్ పత్రాన్ని బిఅర్ఎస్‌రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్‌లతో కలిసి రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

## నామినేషన్ల కోసం 6 క్లస్టర్ల ఏర్పాటు

**మోటకొండూర్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల కోసం 20 గ్రామపంచాయతీలకు ఆరు క్లస్టర్లను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఇందిరా తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచులు ,వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు నిర్ధారించిన క్లస్టర్లలో తమ నామినేషన్లలో ఆర్వోలకు అందజేయాలని తెలిపారు. మోటకొండూర్, క్లస్టర్ లో మోటకొండూర్, ఆరెగూడెం, గిరిజన గూడెం, సికింద్రనగర్, కాటపల్లి క్లస్టర్ లో, కాటపల్లి, నాంచారి పేట, కదిరినిగూడెం,: చాడ క్లస్టర్ లో , చాడ, ముత్తిరెడ్డిగూడెం, కొండాపురం, లో అమ్మనబోలు క్లస్టర్ లో అమ్మనబోలు, ఆబిద్ నగర్, తేర్యాల లో మాటూరు క్లస్టర్ లో మాటూరు, పెద్ద బావి, ఇక్కుర్తి దిలావర్పూర్,లో చందపల్లి క్లస్టర్లులో , చందపల్లి, చామాపూర్, వర్టూరు గ్రామాలకు చెందినవారు నామినేషన్లను దాఖలు చేయాలని, ఎంపీడీవో తెలిపారు.. సర్పంచ్ గా పోటీ చేసే జనరల్ అభ్యర్థులు 2000 ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులు 1000 రూపాయలు, వార్డు సభ్యులు జనరల్ వెయ్యి రూపాయలు ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులు 500 రూపాయలు చెల్లించాలని, నామినేషన్ పత్రము ఇద్దరూ సాక్షుల సంతకాలతో కూడిన స్వీయ ప్రకటన నామినేషన్ ఎన్నికల ఖర్చుల లెక్కల నిర్వహణపై అభ్యర్థి దాఖలు చేయాల్సిన డిక్లరేషన్ ఎస్సీ ఎస్టీ బీసీ వారికి సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రం డిపాజిట్ రిసిప్ట్, పోటీ చేయు అభ్యర్థి ప్రతిపాదికుని నూతన బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ నాలుగు పాస్ ఫోటోలు నామినేషన్ కి కావాల్సిన పత్రాలను సమర్పించాలని తెలిపారు.

## భాస్కర్ రెడ్డిని సన్మానించిన ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, డిసెంబర్ 1 ప్రభాత వా ర్త**

తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన చాడ భాస్కర్ రెడ్డిని సోమవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో ఆయనను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నీల నరసింహులు, ఉపసర్పంచ్ గా ఎన్నికైన నీల కర్ణాకర్, వార్డు సభ్యులు పసుపుల కనకయ్య, అక్కెనపల్లి శ్రీలత బంగారు రెడ్డి, నీల మమతా దుర్గయ్య, కనకయ్య నీల నరసింహులు, పసుపుల కనకయ్య, గ్రామ మదర్ డైరీ పాల సొసైటీ చైర్మన్ పసుపుల కనకయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పసుపుల నర్సింలు పాల్గొన్నారు

## టంగుటూరులో జుకంటి అనిల్ కుమార్ సిపిఎం మద్దతు

**ఆలేరు, డిసెంబర్ 1,ప్రభాతవా ర్త**

ఆలేరు మండలం టంగుటూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి జుకంటి అనిల్ కుమార్ కు భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఎం) టంగుటూరు గ్రామ శాఖ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు డి.రావణ్ మాట్లాడుతూ. టంగుటూరు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తు అనేక రకాల సామజిక సేవ కార్యక్రమాలు చేస్తూన్నటువంటి బి ఆర్ ఎస్ అభ్యర్థి జుకంటి అనిల్ కుమార్ గెలుపు కోసం ప్రతి సిపిఎం కార్యకర్త కృషి చేయాలనీ పిలునిచ్చారు..ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకురాలు జాలపు లక్ష్మి, గ్రామ కార్యదర్శి మడిపెల్లి ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి కూరాకుల మల్లికార్జున్, ,మాజీ వార్డ్ మెంబర్ దాసి కొమలమ్మ,, ఘనపురం కవిత,కూరాకుల యాకమ్మ, ఎలగందుల సత్యలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో పోలీసుల కవాతు

**నాంపల్లి,1డిసెంబర్,ప్రభాతవార్త:**

జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా సోమవారం సమస్యాత్మక గ్రామాలలో సిఐ రాజు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్,కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు.నాంపల్లి,పసునూరు గ్రామాలలో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రజల భద్రతకోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎస్ఐ లింగారెడ్డితోపాటు మర్రిగూడ,చింతపల్లి ఎస్ఐలు కృష్ణారెడ్డి,రామ్మూర్తి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 1, ప్రభాత వార్త :**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీ వల ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే వెనక్కు తీసు కోవాలని సిఐటియు అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్క సోమయ్య గౌడ్ అన్నారు. సోమ వారం హుజూర్ నగర్ పట్టణం లోని సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూని యన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికుల పొట్టలు కొట్టి కార్పొరేట్ శక్తులకు ఎర్ర తివాచీ పరిచే విధంగా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వ నిర్ణ యాలు ఉన్నాయని విమర్శించా రు. భవన నిర్మాణ కార్మికుల సమ స్యలను పరిష్కరించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫ ల్యం చెందాయన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులను సక్రమంగా పనిచేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్ర మంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్య దర్శి షేక్ ముస్తఫా, నాయ కులు ఉప్పతల్ల వెంకన్న, ఉప్పత ల్ల నరేష్, షేక్ నాగుల్ మీరా, నరే ష్, నాగేంద్రబాబు, కృష్ణ, రాజేష్, గోవిందు, అంజయ్య, సంధ్య, విజయ, వెంకటమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించాలి




**మేళ్ళచెరువు డిసెంబర్ 1ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన మేళ్ళచెరువులో ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. తదుపరి జరిగిన ఆరోగ్యసదస్సులో మండల వైద్యాధికారి డాక్టర్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించటమే ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ పధాన ఆశయమని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి హెచ్.ఐ.వి. వైరస్ మందులను ఉచితంగా అందచేస్తామని సక్రమంగా మందులువాడి పోషక ఆహారములు తీసుకున్నచో వ్యాధి తగ్గుముఖం పడుతుందని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో రాజకుమార్, వినోధ్, వెంకటేష్, శ్రీనివాసరెడ్డి, రాజేష్, గోవిందమ్మ, రేణుక, నాగకళ్యాణి, నాగేంద్రమ్మ, స్వరూప తోపాటు అన్నిగ్రామాల వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్తాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన నందిని

**మేళ్ళచెరువు డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

స్థానిక ఐడియల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పసుపులేటి



నందిని, రాష్ట్రస్థాయి బాలికల జూనియర్ కబడ్డీపోటీలకు ఎంపికైనది. ఈ సంధర్భముగా సోమవారం పాఠశాలలో జరిగిన సమావేశములో ప్రిన్సిపాల్ సముద్రాల రమణకుమార్ మాట్లాడుతూ నందిని రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలకు ఎంపికైన సందర్భముగా హర్షం వ్యక్తంచేసారు. రాష్ట్రస్థాయిపోటీలలో విజయంసాధించాలని ఆశీర్వదించి సత్కరించారు. ఈ సమావేశంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## బిల్డింగ్ పెంటింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక



**నేరేడుచర్ల డిసెంబర్ 1 ప్రభాతవార్త**

ఐఎన్టీయూసీ అనుబంధ రాజీవ్ గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.అధ్యక్షుడి గా అమరవరపుశ్రీరాములు,ఉపాధ్యక్షులు గా రేవూరి రామకృష్ణ ,ప్రదాన కార్యదర్శిగాకుర్రివెంకటేశ్వర్లు,ఇంజమూరి. మల్లయ్య ,కార్యదర్శి కామల్ల, నాగేందర్ లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఐఎన్టీ యూసీ నేరేడుచర్ల మండల , పట్టణ అధ్యక్షులు నన్నే పంగ శ్రీనివాస్, ఇంజమూరి పున్నయ్య, గౌరవ సలహాదారులు ఇంజమూరి జానయ్య, మరియు యూనియన్ సభ్యులు. పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి బీసీ వ్యతిరేకతకు స్వస్తి పలకాలి



**. నేరేడుచర్ల, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీ వ్యతిరేకతకు స్వస్తి పలకాలనిబీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు సూచించారు, సోమవారం నేరేడుచర్లలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మంత్రికి బహిరంగ లేఖ విడుదల చేశారు. నల్లగొండ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి బీసీ సామాజాక వర్గానికి చెందిన పూర్ణ కైలాస్ కు ఇవ్వడంతో మంత్రి ఆగ్రహంతో పత్రికా ముఖంగా వ్యతిరేకించారని అన్నారు. ఇప్పుడేమో నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి భర్త మామిడి యాదగిరి ని కిడ్నాప్ చేసి భయ భ్రాంతులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. ˇ కోటిరెడ్డి వెంకటరెడ్డి ఎందుకని ఇలా చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా బీసీ వ్యతిరేకతకు స్వస్తి పలకాలని, లేదంటే రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్, కోశాదికారి రవి ఉన్నారు.

## ఘనంగా రుద్రాభిషేకములు

**మేళ్ళచెరువు డిసెంబర్1 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామివారి ఆలయములో సోమవారం మోక్ష ఏకాదశి సంధర్భముగా ఏకాదశ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిల్వార్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేషఅర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీ గోదాభూళీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీనగర్ కాలనీలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి, ప్రియానగర్కాలనీలో శ్రీకోదండరామాలయం, శ్రీక్రిష్ణ స్వామి ఆలయాలలో ఏకాదశి అభిషేకములు సహాస్రనామార్చనలు, శ్రీసత్యదేవునికి అష్టోత్తరనామార్చనలు, వివిధ పూజాకార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహాణాధికారి, నాగేళ్ళ శంభిరెడ్డి, చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, వెంకటప్రసాదాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రాజపేటలో భక్తిశ్రద్ధలతో ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు.

రాజాపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త : రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం మార్గశిర మాస శుద్ధ ఏకాదశి గీతా జయంతి సందర్భంగా ప్రత్యేక విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించగా బెజగం రాజేశ్వర్, సంధిలా భాస్కర్ గౌడ్, నంగునూరు సత్యనారాయణ, బల్ల దామోదర్, రాపోలు రామచంద్ర రెడ్డి లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీకృష్ణ భగవానునికి అభిషేక పూజలు నిర్వహించగా భక్తజనులు స్వయంగా అభిషేకాలు చేశారు. పంచామృత అభిషేకం అనంతరం నూతన వస్త్రాల అలంకరణ పూలమాలలతో శ్రీ స్వామివారిని ఆలయాన్ని అందంగా అలంకరించారు. అనంతరం భగవద్గీత తో గ్రామ ప్రధాన వీధులలో ఊరేగింపు నిర్వహించి, శ్రీ స్వామివారిని కొలుస్తూ భజనలు చేపట్టారు. భగవద్గీత గ్రంథాన్ని ప్రత్యేక అలంకరణలో



ఏర్పాటుచేసి 18 మంగళహారతుల పాటలు పాడి తమ భక్తిని చాటుకున్నారు. బల్ల దామోదర్ వరలక్ష్మి, రామచంద్రారెడ్డి, బీర్లు సుదర్శన్, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, బల్ల బద్రీనారాయణ పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భగవద్గీత నిర్వాహకులు బెజగం రాజేశ్వర్ నంగునూరు రాజు సంధిల భాస్కర్ లో దాతలను సత్కరించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సోదరీమణులు రాధ, శైలజ, మేన కోడలు శ్రీవిద్య బృందం భగవద్గీత పారాయణ, శ్రీ స్వామివారిని కొలుస్తూ మంగళహారతి పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థులచే భగవద్గీత శ్లోకాల పోటీలు బహుమతుల పంపిణీ, హరే రామ నామ జపంతో భజన కార్యక్రమం, వేద ఆశీర్వచనము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. మొదట ఉప్పల పెద్ద పోచయ్య ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు అద్భుతంగా, చరిత్రలో నిలిచిపోయేలా గొప్పగా గీతా జయంతి ఉత్సవాలు జరగగా, రెండవ సారి రాపోలు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మరో 18 సంవత్సరాలు గీతా జయంతి ఉత్సవాలు నిర్వహించి, మూడవ విడత మొదటి గీతా జయంతి ఉత్సవాలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా విశేషంగా జరిగాయి. వచ్చే ఏడాది ద్వితీయ గీతా జయంతి ఉత్సవాలు మరింత విశేషంగా నిర్వహించాలని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ కోరారు. ఉత్సవాల పురస్కరించుకొని ఆలయాన్ని పచ్చని తోరణాలు పూలమాలలతో అందంగా అలంకరించారు. శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయ అర్చక స్వాములు మంగవెల్లి చైతన్యకుమార్, సోదరుడు పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొని భక్తజనులకు వేద ఆశీర్వచనం చేశారు. పూజల నిర్వహణ పట్ల ప్రత్యేకంగా అభినందించారు.

# నామినేషన్కు డిపాజిట్ ఎందుకంటే

## ...ఆరో వంతు ఓట్లు వస్తేనే సొమ్ము దక్కుతుంది.

... ఆలేరు, డిసెంబర్ 1,ప్రభాతవార్త : గ్రామపంచాయతీతో సహా ఏ ఇతర ఎన్నికలైనా నామినేషన్ వేసే అభ్యర్థి దరఖాస్తుతో పాటు డిపాజిట్ రూపంలో కొంత నగదును చెల్లించాల్సి ఉంటుంది. ఎన్నికల్లో అస్తవ్యస్తంగా అధిక మంది పోటీ చేసేందుకు రాకుండా చిత్తశుద్ధితో ఉన్న నిజమైన అభ్యర్థులే ఉండాలనే ఉద్దేశంతో డిపాజిట్ నిబంధనను ఏర్పాటు చేశారు. సెక్యూరిటీ డిపాజిట్ లేదా నామినేషన్ ఫీజును సాధారణ భాషలో ఖిడిపాజిట్ఖి అని పిలుస్తారు. సర్పంచ్ స్థానానికి పోటీచేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులైతే రూ.1000, జనరల్ అభ్యర్థి అయితే రూ.2000 చెల్లించాల్సి ఉంటుంది. వార్డు సభ్యుని స్థానానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.250, జనరల్ అభ్యర్థులు రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఈ డిపాజిట్ దక్కితేనే పోటీ చేసి పరువు నిలబెట్టుకున్నట్లుగా గ్రామాల్లో భావిస్తారు. ఈ కారణంగానే అసలైన అభ్యర్థులే ఎన్నికల్లో పోటీకి నిల్చునేందుకు ముందుకు వస్తుంటారు. డిపాజిట్ తిరిగి పొందాలంటే.........నామినేషన్ వేసిన అభ్యర్థి చెల్లించిన డిపాజిట్ డబ్బులను సదరు నామినేషన్ తిరస్కర ణకు గురైనా, ఉపసంహరించుకున్న సంద ర్భంలో తిరిగి ఇస్తారు. నామినేషన్ పరిగణలోకి తీసుకొని ఎన్నికలు నిర్వహిస్తే ఆయన పోటీ చేసిన స్థానంలో పోలైన ఓట్లలో చెల్లుబాటు అయ్యే వాటిలో ఆరోవంతు (16.67 శాతం) ఓట్లు అభ్యర్థికి వస్తే ఆ అభ్యర్థికి డిపాజిట్ తిరిగి ఇస్తారు. ఉదాహరణకు ఒక గ్రామంలో చెల్లుబాటు అయ్యే ఓట్లు 600 ఉంటే అభ్యర్థికి అందులో ఆరో వంతు అనగా 100 ఓట్లు రావాల్సి ఉంటుంది. అభ్యర్థి గెలుపుఓటము లతో సంబంధం లేకుండా ఆరోవంతు ఓట్లు వస్తే డిపాజిట్ డబ్బులు తిరిగి ఇస్తారు. లేదంటే డిపాజిట్ కోల్పోతారు. దీన్నే ఖిడిపాజిట్ గల్లంతుఖి అని కూడా పిలుస్తుంటారు.




## ప్రొహిబిషన్ ఎక్సైజ్ నిబంధనలు ఉల్లంఘించిన వైన్ షాపులను రద్దు చేయాలి,



ఆలేరు, డిసెంబర్ 1,ప్రభాతవార్త తెలంగాణ ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన మద్యం షాపుల యజమానులు ప్రొహిబిషన్ ఎక్సైజ్ నిబంధనలు ఉల్లంఘిస్తే వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయాలని భారత మానవ హక్కుల సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బబ్బూరి పోశెట్టి మంగ నరసింహులు డిమాండ్ చేశారు సోమవారం రోజున ఆలేరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆలేరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరిధిలోని వైన్ షాపుల యజమానులు గ్రామాలకు బెల్ట్ షాపులకు మధ్యము సరఫరా చేయడం మూలంగా గ్రామాలలో పేద ప్రజలు మద్యంకు బానిసలు అవుతున్నారు వారి కుటుంబాలు నాశనం అవుతున్నాయి పర్మిట్ రూములలో పొయ్యి ( స్టవ్ ) పెట్టకూడదు కేవలం నిలుచుండి మద్యం సేవించాలి కానీ పరిమిట్ రూములలో కుర్చీలు టేబులు వేయడం ద్వారా అక్కడే రోజంతా మద్యం సేవించి వారి కుటుంబాలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు అందుకే మద్యం షాపు యజమానులు నిబంధనలు ఉల్లంఘించినట్లయితే లైసెన్సులు రద్దు చేయాలి లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభమైన పిఎం శ్రీ పాఠశాల క్రీడోత్సవాలు



ఆలేరు,డిసెంబర్ 01ప్రభాతవార్త ఆలేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పీఎం శ్రీ క్రీడా పోటీల వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంఈఓ ఎర్ర లక్ష్మి మాట్లాడుతూ పాఠశాల పీఎం శ్రీ కాంపిటీషన్ ఇన్చార్జ్ గడసంతల మధుసుధన్ ఆధ్వర్యంలో ఈ ప్రారంభోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు పాఠశాల విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా వివిధ క్రీడల్లో పాల్గొన్నారు ప్రత్యేకంగా కబడ్డీ, కోకో, వాలీబాల్ పుట్బాల్ తో పాటు అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు లాంగ్ జంప్, షాట్ పుట్, పాఠశాల విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా వివిధ క్రీడల్లో పాల్గొన్నారు ఈ పోటీలు రెండు రోజుల్లో పూర్తయితాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు రీటా కవిత, మధు, సంపత్, మల్లేష్ పాఠశాల ఉపాధ్యాయులు మేఘరాజు, వెంకటేష్, శ్రీధర్, స్వామి, సైదులు, మల్లేశం పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహా స్వామికి లక్ష పుష్పార్చన



యాదగిరిగుట్ట, డిసెంబర్ 01,ప్రభాతవార్త :యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి వారికి ఏకాదశి పర్వదినం ను పురస్కరించుకొని. స్వామి వారికి పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమానుసారంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు.



## అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షణ

యాదగిరిగుట్ట, డిసెంబర్ 01,ప్రభాతవార్త:



యాదగిరి లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం లో అయ్యప్ప స్వాముల గిరి ప్రదక్షిణ కార్యక్రమములో భక్తుల రద్దీ అధికంగా ఉన్నప్పటికీ ఎటువంటి ఇబ్బందులు, అంతరాయాలు లేకుండా భద్రతా పరిరక్షణలో అప్రమత్తంగా విధులు నిర్వర్తించిన ఎస్పీఎఫ్ సిబ్బందిని దేవస్థాన ఈ ఓ అభినందించారు. తదుపరి, విభాగాధిపతులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భక్తుల రద్దీ నియంత్రణపై మరింత చర్యలు తీసుకోవడం, సదుపాయాలను మరింత మెరుగుపరచడం, సమన్వయ విధానాలను బలోపేతం చేయడం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అలాగే ఇటీవల ప్రారంభించిన కొత్త అన్నదాన సత్రంలో భక్తులకు ఎటువంటి అంతరాయం లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు, సేవలు సమగ్రంగా అందుబాటులో ఉండాలని సూచించారు. భక్తులకు స్పష్టమైన సమాచారాన్ని అందించేందుకు ఆలయ ప్రాంగణంలో సేవలు, పూజలు, సమయాలు, దర్శన విధానం, ఇతర అవసరమైన వివరాలతో కూడిన సూచిక బోర్డులు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని ఈ ఓ ఆదేశించారు. భక్తుల సేవే ప్రధాన ధ్యేయంగా భావించి, ఆలయ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అన్ని విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు.

## ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్త

రాజాపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త : ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని రాజపేట లో సోమవారం నగర సంకీర్తన జరిగింది. రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా హరే రామ నామ జపంతో కార్యక్రమం సాగింది. గీతా జయంతి సందర్భంగా భగవద్గీతను ప్రత్యేక పల్లెంలో పూల మధ్యన పెట్టి శిరస్సుపై పెట్టుకుని నగర సంకీర్తన నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, బీర్లు శ్రీనివాసులు హరే రామ నామ జపం చేయగా తోటి భక్తజనులు కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో గ్రామం అంతా హరే రామ నామ జపంతో మార్మోగింది. గ్రామ ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఏకాదశి రోజు హరే రామ నామ జపంతో నగర సంకీర్తన కార్యక్రమాన్ని మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసపల్లి శ్రీధర శర్మ ఆధ్వర్యంలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు పర్యవేక్షణలో సాగుతుంది.

# రిటర్నింగ్ఆఫీసర్లు బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలి

**.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ ఆఫీసర్లు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఫేస్2 రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రిటర్నింగ్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు రిటర్నింగ్ ఆఫీసర్ కు పూర్తి బాధ్యత ఉంటుందని, అభ్యర్థి రోజు వారి ఎన్నికల ఖర్చు వివరాలను తనిఖీ చేయడం, వివరాలు ఇవ్వడంలో విఫలమైతే వారికి నోటీసులు జారీ చేసే అధికారం, మండల కేంద్రం నుండి పోలింగ్ మెటీరియల్ సర్పంచ్, వార్డు పోలింగ్ కేంద్రానికి, పి ఓ కి అందచేయాలని మీకు సంబంధించిన గ్రామపంచాయతీలో పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లు మరియు ఇతర పోలింగ్ ఏర్పాట్లు పరిశీలించాలని, ఓటర్లకు బిఎల్ఓ ద్వారా ఫోటో ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందిని పోలింగ్ స్టేషన్ కు పంపించడం సామాగ్రి సరఫరా, పోలింగ్స మర్థవంతంగా పర్యవేక్షి ంచడం, పైఅధికారులకు నివేదికలు పంపించాలని, పోలింగ్ జరిగేటప్పుడు ఏదైనా అనుకోని సమస్య ఎదురైతే వాటిని పరిష్కరించాలని కౌంటింగ్ ప్రదేశం, పోలీస్ సిబ్బంది, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు, ఫలితాలు ప్రకటించుట, ఉప సర్పంచ్ ఎన్నిక, వ్యయాన్ని పర్యవేక్షి ంచటం, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ సంబంధిత విధులు రిటర్నింగ్ ఆఫీసర్లు సమర్థవంతంగా నిర్వహించాలని పూర్తిగా చెక్ లిస్ట్ ప్రకారం బాధ్యతలు నిర్వహించాలని, ఎలాంటి పొరపాటు జరిగినచో ఎన్నికలపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కోల్పోవడం జరుగుతుందని, ప్రజాస్వామ్య బద్ధంగా, బాధ్యతయుతముగా ఎన్నికల విధులు నిర్వహించి సూర్యాపేట జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేయడం మీ అందరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డీఎఫ్ఓ సతీష్, ట్రైనర్లు రమేష్, వెంకటేశ్వర్లు,రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి కోసం సేవాభిలాషి అభ్యర్థి పులిచెర్ల ప్రభు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 01 (ప్రభాత వార్త)**



జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పులిచర్ల ప్రభు గత నెల 29వ తేదీన నామినేషన్ దాఖలు చేయగా, బీఆర్ఎస్ పార్టీ ఆయనను అధికారికంగా బలపరచింది.పులిచెర్ల ప్రభు విద్యార్థి దశ నుంచే ఉద్యమ కాలం వరకు పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని ప్రజా ఉద్యమాల్లో గుర్తింపు పొందారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో తన వంతు పాత్ర పోషించానని ప్రభు తెలిపారు.ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామ ప్రజల హక్కుల కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధిని లక్ష ్యంగా తీసుకుని అర్వపల్లి గ్రామంలో బస్టాండ్ నిర్మాణం, ప్రయాణికులకు మరుగుదొడ్లు, దేవాలయం నుండి దర్గా వరకు సీసీ రోడ్లు, క్రీడా మైదానం, నిరుపేదల కోసం కల్యాణ మండపం వంటి అవసరమైన మోలిక వసతుల కల్పన నా ప్రాథమిక లక్ష ్యం. అదేవిధంగా అనాథ వృద్ధులు, పేద విద్యార్థులకు నా తండ్రి జ్ఞాపకార్థం వ్యక్తిగత సహాయం అందిస్తాను" అని ప్రభు హామీ ఇచ్చారు."నేను మీ ఇంటి బిడ్డను.. బడుగు, బలహీన వర్గాల బిడ్డను. మీరు ఆశీర్వదిస్తే, మీ సేవకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను. భారీ మెజారిటీతో గెలిపించి అర్వపల్లిని ఆదర్శ గ్రామంగా మారుస్తాం" అని ప్రభు గ్రామ ప్రజలను కోరారు.గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో ప్రభుకు మద్దతు తెలియజేస్తున్నారు.

## ముమ్మరంగా రెండో రోజు కొనసాగుతున్న నామినేషన్లు



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్1, ప్రభాత వార్త:**

మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రెండో రోజు నామినేషన్లు ముమ్మరంగా కొనసాగాయి. కాగా నామినేషన్ లో దాఖలు చేయడానికి అభ్యర్థులు తమ క్యాడర్ సభ్యులతో కలిసి ర్యాలీగా కలిసి నామినేషన్స్ సెంటర్ కి బయలుదేరి వెళ్లి నామినేషన్లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా రెండో రోజు సర్పంచ్ అభ్యర్థులు 37 మంది దాఖలు చేయగా వార్డు సభ్యులుగా 127 మంది దాఖలు చేశారని ఎంపీడీవో వనపర్తి భాస్కర్ తెలిపారు ఇప్పటివరకు రెండు రోజులకు కలిసి 52 మంది సర్పంచ్ కు 147 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఆయన తెలిపారు. ఉదయం నుండి మందకొడిగా సాగిన నామినేషన్ ప్రక్రియ మధ్యాహ్నం మంచి ముహూర్తం ఉందని నాలుగు గంటల నుండి ఊపందుకుంది. ఈ నేపథ్యంలో అధికారులు ఐదు గంటల లోపు నామినేషన్ పత్రాలతో వచ్చిన వారందరికీ టోకెన్లు పంపిణీ చేసి సుమారు 7 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియను కొనసాగించారు.

## కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ.

**త్రిపురారం,డిసెంబరు 1 ప్రభాతవార్త:.**



ఈనెల 14న నిర్వహించనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల కొరకు చేపట్టిన నామినేషన్ల ప్రక్రియ సోమవారం రెండో రోజు మండలంలోని తొమ్మిది క్లస్టర్ లలో కొనసాగింది. మంచి ముహూర్తం ఉండడంతో సర్పంచ్, వార్డు పదవులకు నామినేషన్ సమర్పించే అభ్యర్థులు నిర్ణి త సమయంలో గా రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్లు సమర్పించారు. త్రిపురారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆలంపల్లిరమణ నామినేషన్ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అ నుముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి బొర్రాయిపాలెం గ్రామ సర్పంచ్ పదవికి బారాస బలపరిచిన రాయి నబోయిన పుల్లయ్య నామినేషన్ కార్యక్రమంలో ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్ లు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు బలపరిచిన అభ్యర్థులు వారి మద్దతుదారులతో కలిసి నామినేషన్ లు రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. దీంతో ఆయా గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది. మండలంలోని 32 గ్రామపంచాయతీలలో సర్పంచ్ పదవులకు 57 వార్డు సభ్యుల పదవులకు 157 నామినేషన్లు సమర్పించినట్లు అధికారులు తెలిపారు.

## రెండో రోజు పోటెత్తిన నామినేషన్లు

**హాలియా ప్రభాతవార్త డిసెంబర్ 1**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండో విడత ఎన్నికల్లో భాగంగా అనుముల మండలంలో రెండవ రోజు నామినేషన్లు పోటెత్తాయి. మొత్తం 24 గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులకు గాను 66 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో సుజాత తెలిపారు. 202 వార్డు మెంబర్లకు గాను 89 నామినేషన్లు దాఖలైనట్లు ఆమె పేర్కొన్నారు. మండలంలోని ఇబ్రహీంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా యువజన కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి వంశీకృష్ణారెడ్డి తమ నామినేషన్ దాఖలు చేశారు. యాచారం సర్పంచ్ అభ్యర్థిని కుందూరు స్వాతి రాజేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.



# సూర్యాపేట వార్త



## సూర్యక్షేత్ర దర్శనంతో విద్యార్థుల్లో ఆధ్యాత్మిక అవగాహన



**జాజిరెడ్డిగూడె, డిసెంబర్ 1 (ప్రభాత వార్త)**

సూర్యాపేటలోని న్యూ మిలీనియం హైస్కూల్ విద్యార్థులను సోమవారం సూర్యనారాయణ స్వామి అఖండ జ్యోతి స్వరూప సూర్యక్షేత్రానికి తీసుకువచ్చారు.విద్యార్థులకు ఈ సందర్భంగా సూర్యక్షేత్ర విశిష్టత, చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక ప్రాధాన్యత మరియు శక్తి కేంద్రంగా ఉన్న ప్రదేశం గురించి వివరించబడింది.ఈ క్షేత్రం దక్షి ణ భారతదేశంలో మొట్టమొదటి సూర్యదేవాలయంగా గుర్తింపు పొందింది. తిమ్మాపురం గ్రామంలో, పచ్చటి చెట్ల మధ్య, గుట్టల మధ్య సహజ కాస్మోటిక్ ఎనర్జీ అధిక స్థలంలో నిర్మించబడిన ఈ ఆలయం ప్రస్తుతం ఆధ్యాత్మిక కేంద్రం మరియు పర్యాటక ఆకర్షణ కేంద్రంగా మారుతోంది.ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు రజిత, జనార్ధన్, గణపురం నరేష్, కే. రామచంద్రయ్య, ఇంద్రారెడ్డి, అర్చకులు బీం పాండే మరియు అంకిత్ పాండే పాల్గొన్నారు.ప్రశాంత వాతావరణం, సహజ సౌందర్యం మరియు శక్తి క్షేత్రం కారణంగా భక్తులు, విద్యార్థులు, సందర్శకుల రాక రోజురోజుకు పెరుగుతోంది.

## యువత స్వయంకృషితో ఎదగాలివ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి



**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

యువత స్వయంకృషితో ఎదగాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్ సమీపంలో నిర్వాకులు ఆల్దాస్ నాగార్జున ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన తెలంగాణ కట్స్ మటన్, చికెన్ మాంసాహార దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన మటన్, స్నేహ వారి చికెన్ ను వినియోగదారులకు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్ గౌడ్, పోల గాని బాలు గౌడ్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, సంజయ్, సోహెల్, మాద నవీన్, రమేష్, రామకృష్ణ, బంటు, అఖిల్, పవన్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు

## దిత్వా తుఫాన్ రైతులు అప్రమత్తంగా ఉండాలి

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 01:**

దిత్వా తుఫాన్ ప్రభావంతో సూర్యాపేట జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ సూచించింది.వరి ధాన్యాన్ని తడవకుండా కవర్లతో భద్రపరచాలని, పత్తి పంటలో మిగిలిన కాయలను వెంటనే ఏరుకోవాలని అధికారులు తెలిపారు.పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జాజిరెడ్డిగూడెం ఎస్ఐ ఈట సైదులు సూచించారు.

## చౌటుప్పల్ చేరుకున్న పాదయాత్ర

**చౌటుప్పల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

పెండింగ్ లో ఉన్న 10 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త ఆధ్వర్యంలో ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు చేస్తున్న పాదయాత్రలో భాగంగా 15 వ రోజు సోమవారం చౌటుప్పల్ కు చేరుకుంది. సుమారు 300 మంది విద్యార్థులతో కలిసి చిన్న కొండూరు రోడ్ లోని గాంధీ పార్క్ నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ దత్త మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని, లేని పక్షంలో విద్యార్థుల సర్టిఫికెట్ లు మంజూరు చేయాలని జీవో విడుదల చేయాలని, మహిళలకు ఫ్రీ బస కాదు, ఫీజు రీయింబర్స్ మెంట్ కావాలి




అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనె శ్రీ శ్రీ, విద్యార్థి నాయకుడు ముదిగొండ పవన్, జక్కుల రాజేష్, సాయి వినయ్, భాషాబోయిన ఉపేందర్ రోహిత్ , యువరాజు, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఫిషరీస్ జిల్లా చైర్మన్ సంజయ్ బాబు కు సన్మానం

**చౌటుప్పల్ డిసెంబర్ 1 ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన పాశం సంజయ్ బాబు ముదిరాజ్ ను సోమవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పూల బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి



రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, కొయ్యడ సైదులు గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల విప్లవ కుమార్, దేప రాజు, కంచరకుంట్ల రాంరెడ్డి, ఊడుగు శ్రీనివాస్, బొడిగే బాలకృష్ణ, సందగళ్ళ సతీష్, ఊడుగు రమేష్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మీ బిడ్డగా ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**ఆమనగల్లు సర్పంచ్ అభ్యర్థి చింతకాయల వీరేందర్**

**వేములపల్లి, డిసెంబర్ 1: ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక ఎన్నికల నామినేషన్ లో భాగంగా ఆమనగల్లు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా చింతకాయల వీరేందర్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా వీరేందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు..గ్రామ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా గ్రామం కోసం మీ సేవకుడిగా పని చేస్తానని పారదర్శక పాలన సమాన అభివృద్ధిగా పని చేస్తానని అన్నారు.ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రతి కుటుంబానికి మేలు చేసేలా గ్రామంలోనే ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదమే నా గెలుపుకు లక్ష ్యమని అన్నారు.ఒక్కసారి సర్పంచ్ గా నన్ను గెలిపించి ఆశీర్వదించండి గ్రామ అభివృద్యే



లక్ష ్యంగా పని చేస్తానని తెలిపారు.విద్యావంతులు కావడంతో గ్రామంలోని ప్రతి సమస్యపై అవగాహన ఉన్న నాయకుడిగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని, గ్రామంలో విభజించి పాలనను అంతమందించి...గ్రామ ప్రజల సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి గ్రామస్తుల సహాయంతోగ్రామపంచాయతీ అభివృద్ధిని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల మిన్నయ్య,మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు,మాజీ వార్డ్ నెంబర్లు మెరుగు జాని,పెరుమాళ్ళ రమేష్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేక జయరాజు,ఎస్సీ సెల్ అధ్యక్షులు మెరుగు అనిల్, సురేష్,ఉత్తెర్ల శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**ధర్మసాగర్ డిసెంబర్ 1 ( ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారని ఎన్ని ట్రక్కులు మిల్లులకు వెళ్లాయని ఓపిఎంఎస్ ద్వారా ఎంతమంది రైతుల వివరాలను ఎంట్రీ చేశారని గత సీజన్లో ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ప్రస్తుత సీజన్లో ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని ధాన్యానికి సంబంధించిన ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రక్ సీట్లను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. ఓపిఎంఎస్ లో ధాన్యము విక్రయించిన రైతుల వివరాలను నమోదు చేసి వారి ఖాతాలో డబ్బులు పడే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను స్థానిక తహసిల్దార్ గుత్తికొండ సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ డిపిఎం రాజేంద్రప్రసాద్ ఏపీఎం దేవానంద్ సీసీ శ్రీనివాస్ దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.



## ధర్మసాగర్ పి హెచ్ సి ఎయిడ్స్ అవగాహన ర్యాలీ

**ధర్మసాగర్ డిసెంబర్ (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సోమవారం వరల్డ్ ఎయిడ్స్ డే ను పురస్కరించుకొని ధర్మసాగర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ధర్మసాగర్ బస్టాండ్ అమరవీరుల స్థూపం వరకు ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి అరుణ ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ జగదీశ్వర్ ప్రసాద్ పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ రుచిత సూపర్వైజర్ కే రామ్ మోహన రావు నర్సింగ్ ఆఫీసర్స్ సునీత రాజ్యలక్ష్మి ్ర ల్యాబ్ టెక్నీషియన్ కాజా అజీముద్దీన్ హెల్త్ అసిస్టెంట్ విద్యాపతి కరుణాకర్ ఆయుష్ ఫార్మసిస్ట్ శ్రీకాంత్ రాఘవేందర్ శాంతి కేజీబీవీ ట్యూటర్ పౌర్ణమి వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వాములకు విరాళం అందజేసిన ఎన్నారై

**హాలియా ప్రభాతవార్త డిసెంబర్ 1**



నల్గొండ జిల్లా అనుముల మండలం హాలియా రామాలయంలో అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేసిన ఎన్నారై మాలే సతీష్ రెడ్డిని హాలియా సీఐ దేవిరెడ్డి సతీష్ రెడ్డి, ఎస్ఐ బండి సాయి ప్రశాంత్, కాంగ్రెస్ మండల పార్టీమండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల అన్నదానానికి విరాళం అందించడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో గురుస్వామి మేడేపల్లి మోహన్ రావు, వర్కాల సుధాకర్ రెడ్డి, రిమ్మలపూడి రామకృష్ణ, ఆంజనేయులు, మంద నర్సిరెడ్డి, శ్రీనివాసరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏ. వి. వి పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**డిసెంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:1969 70 సంవత్సరానికి చెందిన ఏ వి వి పాఠశాల విద్యార్థులు సోమవారం రోజున సుశీల్ గార్డెన్ లో సలువాజీ ఆంజనేయులు ప్రారంభ ఉపన్యాసంతో కార్యక్రమం మొదలైంది. ఈ సందర్భంగా ఏ వి వి పూర్వ విద్యార్థి ఆంజనేయులు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఒక మధుర స్మృతి అని తెలుపుతూ, ఇలా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది అని తెలియజేశారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డ చిన్ననాటి మిత్రులం అందరం కూడా గత 7 సంవత్సరాలుగా ఇలా ప్రతి సంవత్సరం కలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. చిన్ననాటి మిత్రుల కష్టసుఖాలలో పాలుపంచుకోవడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. సుమారు వందమంది కలుసుకున్న ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ మాట్లాడుతూ తమ చిన్ననాటి జ్ఞాపకాలని తలుచుకుంటూ ఆనందపడ్డారు. ఈ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో చాలా ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్ననాటి స్నేహితులందరికీ జైన గోపీనాథ్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న చిన్ననాటి స్నేహితులందరికి గిఫ్ట్ లను అందించడం జరిగింది. అదేవిధంగా ఈ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆత్మీయ సమ్మేళన కమిటీ సభ్యులు చందా రఘువీర్, గుమ్మడవెల్లి సత్యనారాయణ, నాగ బండి మహాబలేశ్వర్, రేకులపల్లి వెంకన్న, మంద ప్రకాష్, పల్లెర్ల వీరన్న, టి. సుబ్రమణ్యం, ఏ. వెంకటేశ్వర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి

**గరిడేపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**



ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కోదాడ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో సోమవారం రాత్రి ఎన్నికల నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్న విషయాన్ని వివరిస్తూ కళాజాత బృందం కళాకారులతో ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ ఎన్నికల కోడ్ అమలు చేస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన సూచించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు కఠినతరంగా ఉంటాయని ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో తగాదాలు పెట్టుకుంటే భవిష్యత్తులో సమస్యలు వస్తాయన్నారు. గ్రామాలు ఎన్నికల విషయంలో మంచి చరిత్రను కలిగి ఉండాలని కోరారు. ప్రజలు ప్రలోభాలకు గురికా వద్దన్నారు. సోషల్ మీడియాలో ఇతర వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలను, అభ్యంతర కరమైన పోస్టులను పెట్టవద్దన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విహారం కలిగించకుండా ఎన్నికల నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హుజూర్నగర్ సిఐ చరమందరాజు, గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్, పోలీస్ సిబ్బంది, పోలీస్ కళాబృందం ఇన్చార్జి ఎల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, గురులింగం, సత్యం తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లిలో టియుఎఫ్ఐడిసి కింద మంజూరైన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాలన్ని సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు.. పట్టణంలో పాత నీటి ట్యాంకర్ కూలుస్తున్న విషయం ప్రజలకు తెలియజేయాలని, నూతన వాటర్ టాంకర్ నిర్మించే వరకు త్రాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మార్చి 31 నాటికి పెద్దపల్లి పట్టణంలో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్, నీటి పన్ను, ఇతర పన్నుల సేకరణ నిర్దేశిత లక్ష్యం ప్రకారం 100శాతం వసూలు చేయాలని అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, బహిరంగ ప్రదేశాలు చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలని అన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్ద నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, పాత ట్యాంక్ కూల్చివేత, నూతన ట్యాంక్ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ ఎఇ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన కు ఆకర్షితులయ్యే పార్టీలో చేరికలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



జనరంజకంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన కొనసాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం వారికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో వేల్పుల మనోహర్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మెన్ ఆలువాల దామోదర్ రెడ్డి, దాసరి చంద్రశేఖర్ రెడ్డి, వంగల సత్యనారాయణ రెడ్డి, ఆలువాట రాజిరెడ్డి, వేల్పుల సతీష్, బిరుదు మల్లేశం, కంది ఓదెలు, రాపోలు శంకర్, పింద్యాల జనార్ధన్ రెడ్డి, ఇరుమల్ల హన్మంత్, కూర భూంరెడ్డి, వేల్పుల అంజయ్య, పబ్బతి నారాయణ రెడ్డి, మరాటి లింగయ్య, ఆవునూరి జితేందర్, ఆవునూరి సుమన్, మరాటి కనుకయ్య, ఆవునూరి అజయ్, గొట్టే మల్లేశం, బొల్లం అంజయ్య , శ్రీరాల రాములు, మరాటి మహేందర్, అదెలా రవి, ఆవునూరి రాజేశం, ఆవునూరి అనిల్, బొంకురి కొమురయ్య, ఆవునూరి తిరుపతి, ఆవునూరి అరవిందు, గద్దల సతీష్‌తోపాటు 100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి కోమిటి రెడ్డిని బర్త్ రఫ్ చేయాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్త్ రఫ్ చేయాలని అఖిల భారత యాదవ యువజన సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని యాదవ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీలారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవులు మాట్లాడారు. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో యాదవ కుటుంబంకు చెందిన మామిడి లక్ష్మి, మామిడి గిరి యాదవులపై మంత్రి అనుచరుడు ఉట్కూరి సందీప్ ప్రవర్తించిన అనాగరిక ఘటనను ముక్తకంఠంతో ఖండిరచారు. నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి, వారికీ బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఇలాంటి వాటికి ప్రోత్సహిస్తున్న మంత్రిని బర్త్ రఫ్ చేయాలన్నారు. మళ్లీ ఇలాంటివి ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు పోసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి దారవేణి పోచం యాదవ్, మంద భాస్కర్ యాదవ్, రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దాడి చంద్రమోళి యాదవ్, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మినవేని కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, జిల్లా నాయకులు దారవేణి రాజు యాదవ్, గట్టయ్య యాదవ్, కేశవులు యాదవ్, సత్యం యాదవ్, పాల్గొన్నారు.

## కార్డు ఉన్న వారికి మాత్రమే ఇంటి పనులు అప్పగించాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

రాజరాజేశ్వర అసోసియేషన్ యూనియన్ కార్డు ఉన్న వారికి మాత్రమే ఇంటి పనులు అప్పగించాలని శ్రీ రాజరాజేశ్వర మార్బుల్ అండ్ టైల్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు తాండ్ర సదానందం, జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రవి భవన యాజమానులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రేతర, ఇతర జిల్లాల నుంచి వస్తున్న మార్బుల్ అండ్ టైల్స్ కార్మికుల వల్ల పనుల్లో నాణ్యత లోపాలు ఎదురవుతున్నాయని తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో శ్రీ రాజరాజేశ్వర మార్బుల్ అండ్ టైల్స్ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్‌లో పనిచేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా యూనియన్ గుర్తింపు కార్డు తీసుకోవాలని, ప్రతి నెలా సమావేశం నిర్వహించు కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రధానంగా యూనియన్ నిర్ణయించిన ధరలకు మాత్రమే పనులు చేయాలి తప్ప, ఆ ధరలను తగ్గించి పని చేయడం వలన నాణ్యత లోపిస్తుందని హెచ్చరించారు. ఇంటి యజమానులు తక్కువ రేటుకు పనిచేసే వారిని ఆశ్రయిస్తే భవిష్యత్తులో రిపేర్లకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమస్యను నివారించేందుకు వచ్చే జనవరి 2026 మాసం నుంచి మార్బుల్ పనులకు కొత్త ధరలను యూనియన్ నిర్ణయిస్తుందని, ఆ ధరల ప్రకారమే యజమానులు పనులు చేయించుకోవాలని కోరారు. పని ఇచ్చేటప్పుడు కార్మికుల వద్ద యూనియన్ కార్డు ఉందా లేదా అని పరిశీలించాలని, యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, తక్కువ ధరలకు పని చేయించుకుంటే తలెత్తే సమస్యలకు యూనియన్ బాధ్యత వహించదని వారు స్పష్టం చేశారు. ఇంటి ఇంటీరియర్ పనిలో నాణ్యత చాలా ముఖ్యమని, లక్షల రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకునే యజమానులకు లోపాలు ఉన్న పనుల వల్ల ఇబ్బంది కలగకూడదని అన్నారు. ఇటీవల పని నాణ్యత సరిగా లేదని ఫిర్యాదులు అందాయని, యూనియన్‌లో లేని కార్మికులు సగం పనులు చేసి విడిచిపెట్టి వెళ్తున్నారని ఆయన వివరించారు.

## పులి చెరువును పర్యాటక ప్రాంతం చేయడమే లక్ష్యం



**..ఆలేరు, డిసెంబర్ 1,ప్రభాతవా**

బహదూర్‌పేట పులి చెరువును పర్యాటక ప్రాంతంగా చేయడమే లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేటలో సుందరీకరణ పనులు మూడు కోట్ల 14 లక్షల 60 వేల రూపాయలు అమృత్ 2.0 నిధులతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు చెరువు వద్ద సాయంకాలం తో పాటు సెలవు రోజుల్లో వచ్చి గడిపే అందుకు అవసరమైన కల్పించనున్నారు. చెరువు వద్ద కట్ట విస్తరణ, గ్రీనరీ, లైటింగ్, బెంచీలు, పూల మొక్కలు, ఏర్పాటు చేసి అంతా పచ్చగా ఉండేలా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. పట్టణాలలో పెరుగుతున్న జనాభా సంఖ్యను దృష్టిలో పెట్టుకొని చెరువులను అభివృద్ధి చేయడం కల్పించిందన్నారు. చెరువులు సుందరీకరణ ద్వారా పిల్లలతో పాటు పెద్దలు కూడా బయటికి వచ్చి పేద తీరే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణ, సమ్మయ్య, అంగడి ఆంజనేయులు, కుళ్ళ నర్సింహులు, వట్టిపల్లి లక్ష్మణ్, సిద్దిరాజు, రాములు,కుళ్ళ సతయ్య, సిద్దులు, పర్శి నరేశ్,ఉతా పవన్, రాజేష్, మల్లెల శ్రీకాంత్, క్రాంతి, ఎలందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో 4,5,6వార్డులో సమస్యల పరిశీలన



**.యాదగిరిగుట్ట, డిసెంబర్ 01,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పాత గుండ్లపల్లి , బీసీ కాలని లో పలు సమస్యల మీద బీజెపి పార్టీ ఆధ్వర్యంలో 4,5, 6 వార్డులను పర్యటించారు. సమస్యలను గుర్తించి మున్సిపల్ కమిషనర్ ని కలిసి మెమోరాండంను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ పేరు కే మున్సిపల్ కాని సమస్యల దిబ్బ గా ఉంది. ఈ కింది సమస్యల మీద మెమోరాండం ఇవ్వడం జరిగింది 1 . బాలుర హాస్టల్ నుండి వడయిగూడెం వరకు సీసీ రోడ్ పోయాలి. అక్కడ నీళ్లు పోవడం ద్వారా వాడాయి గూడెం నుండి పాత గుండ్లపల్లి రాకపోకలు పూర్తిగా బంద్ అయింది. 2. స్మశానం వరకు సీసీ రోడ్ పోయాలి. 3. బాలుర హాస్టల్ దగ్గర ఉన్న వ్యర్థాలు పూర్తిగా తొలగించాలి. 4. అమృత్ స్కీమ్ లో భాగంగా తొవ్విన సీసీ రోడ్ లను తిరిగి నిర్మించాలి. 5. అంగడి కింది నుండి హాస్టల్ వరకు స్ట్రీట్ లైట్స్ అమర్చాలి. 6. పాతగుండ్లపల్లి, బీసీ కలని, శ్రీరామ్ నగర్ లోని వృద్ధులకు పింఛన్ కేంద్రం ఇక్కడే ఏర్పాటు చేయాలి . 7. పురాతన రామాలయం, శివాలయాన్ని పునరుద్ధరించాలి. ఇట్టి కార్యక్రమం లో స్టేట్ సెల్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమోళి, ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్ , కార్యదర్శులు ఆవుల సత్యనారాయణ, దొమ్మాట ప్రభాకర్, ఆలేటి కర్ణ, సీనియర్ నాయకులు భోంగిరి శ్యామ్, తాళ్ల భాస్కర్ రెడ్డి, బండారపు మల్లేష్, దొమ్మాట నరేష్, శివరాత్రి శ్రీశైలం, గాదె వంశీ , సుధగాని శివ, కాలూరి విజయ్,దేవర స్వామి, బొమ్మ నరేష్, ఆలేటి రాజు ,రాపోల్ నవీన్ ,శివరాత్రి వంశీ ,శివరాత్రి రాజు ,శివరాత్రి సాయి ,తేజ ,బోధ సందీప్ ,శివరాత్రి బాబు ,ఆలకుంట్ల చందు ,ఆలకుంట్ల నాగార్జున ,శివరాత్రి చందు, కర్రె శ్యామ్ సంధ ప్రవీణ్, రమేష్ తదితురులు పాల్గొన్నారు.

# అధికార పార్టీకి సర్పంచిగా అభ్యర్థులు లేరా

ఎమ్మెల్యే పై నమ్మకం లేఖన.

స్థానిక నాయకుల లోపమా.

. బొమ్మలరామారం డిసెంబర్ 1 ప్రభార్తవార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కాకముందే మండలంలోని కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ అభ్యర్థులు దొరకకపోవడం విడ్డూరం పూర్తి వివరాలకు వెళితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి కాంగ్రెస్ 10 సంవత్సరాలు అధికారం లేకపోవడంతో తెలంగాణ ప్రజలు 2023లో సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపుకు శక్తి వంచన లేకుండా శక్తి కీ మించి పనిచేసిన నాయకులకు వారి వారి గ్రామాలలో రిజర్వేషన్ తారుమాడవడంతో తీవ్ర ఆందోళనలో ఉన్న కొందరు నాయకులు కొందరు నాయకులకు పోటీ చేద్దాం అనుకున్న ఎమ్మెల్యే సపోర్ట్ చేయకపోవడంతో ఎటు తేల్చుకోవలో తెలియక తీవ్ర ఆవేదనలో ఉన్న కొందరు నాయకుల ఎమ్మెల్యే పై విమర్శ చేయడం పాటు పార్టీ మారాలని ఆలోచన కూడా ఉన్నట్లు సమాచారం. రెండు సంవత్సరాలు కాకముందే పార్టీలో పోటీ చేసేందుకు నాయకులు కరువు అవడం అధికార పార్టీలో ఎమ్మెల్యే లోపమా....? స్థానిక నాయకుల లోపము....? కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నారు.కొందరు స్థానిక నాయకులు ఒంటెద్దు పోకడ పోవడంతో పాటు ప్రతిదీ మాకే తెలియాలి మాకే చెప్పాలి మా ద్వారానే ఎమ్మెల్యే దగ్గర పోవాలి అనే అహంకార భావనతో ఉన్న నాయకులకు కిందిస్థాయి నాయకులు ధైర్యం చెప్పకుండాపోటీ చేయాలనే ఆలోచన రాకుండా బయట వ్యక్తులను పార్టీలో చేర్చి పోటీ చేపించుకుందామనుకోవడంతో పోటీ చేద్దామనుకున్న నాయకులు విరమించుకున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో చీలిక వచ్చిందని కాంగ్రెస్ కాంగ్రెస్కార్యకర్తలు నిర్మొహమాటంగా అంటున్నారు అధికార పార్టీకి అభ్యర్థి కోసం ఇతర పార్టీల టికెట్ ఇవ్వని అభ్యర్థులపై గురిపెట్టి ఎమ్మెల్యే కోసం అహర్నిశలు కష్టపడ్డ వారిపై సర్పంచి టికెట్లు ఇవ్వకపోవడంతో వారు వేరే పార్టీకి గ్రామస్థాయిలో మద్దతిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనాప్పటికీ అధికార పార్టీకి గ్రామపంచాయతీ



సర్పంచ్ ఎన్నికలకు అభ్యర్థులు దొరకకపోవడం పోవడం తొ గ్రామ ప్రజల్లో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది ఇది ప్రభుత్వానికి వ్యతిరేక నినాదమా లేక ఎమ్మెల్యే పై వ్యతిరేకమ స్థానిక నాయకుల పై వ్యతిరేకమ కార్యకర్తల్లో ఆవేదన వ్యక్తం అవుతుంది కాంగ్రెస్ కార్యకర్తలు విచ్ఛిన్నమై గతంలో దూరమైన వ్యక్తులకు నేడు జరిగే సర్పంచ్ ఎలక్షన్లలో దగ్గరై వారికోసం పనిచేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ఇంకా సమయం ఉన్నందున కార్యకర్తలకు మనోధైర్యం నింపే అవకాశం కూడా ఉందని ఎమ్మెల్యే చొరవ తీసుకొని విచ్చిన్నం అయినా కాంగ్రెస్ కార్యకర్తలను ఏకతాటిపై నడపాలని కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నారు సమయం ఉన్నందున కార్యకర్తలకు మనోధైర్యం నింపే అవకాశం కూడా ఉందని వారిని ఏకతాటిపై నడపాలని కూడా కాంగ్రెస్ నాయకులు నిర్మొహమాటంగా తెలియపరుస్తున్నారు.....

# మలి విడతలో ఆగని నామినేషన్ల జోరు

**రెండవ రోజు 150 సర్పంచ్ స్థానాలకు 270 నామినేషన్లు,**

**1332 వార్డు స్థానాలకు 957 నామినేషన్లు**

**నేడు భారీగా దాఖల కానున్న నామినేషన్ల పర్వం**

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:

పల్లె ఎన్నికల రెండో విడత నోటిఫికేషన్ వెలువడిన తర్వాత జిల్లాలో నామినేషన్ల హోరు రెండవ రోజు మరింత వేగం పుంజుకుంది. తొలి రోజు నుంచే అభ్యర్థుల రద్దీ దర్శనమిస్తుండగా, మంగళవారం నాటికి ఈ జోరు మరింతగా కొనసాగనుందినామినేషన్ల దాగలలో కొనసాగుతున్న జోరు..జిల్లా వ్యాప్తంగా 150 సర్పంచ్ స్థానాలకు 270 నామినేషన్లు దాఖలయ్యాయి. గ్రామాల్లో సమీకరణాలు మారుతుండటంతో అనూహ్యంగా పలువురు కొత్త ఆశావాహులు రంగంలోకి దిగారు.ఇదే సమయంలో 2వ విడత ఎన్నికల జరుగుతున్న 5 మండలాల పరిధిలోని 150 గ్రామపంచాయతీ సర్పంచ్ లకు గాను 270 నామినేషన్లు ,వాటి పరిధిలోని1332 వార్డు స్థానాల గాను సోమవారం 957 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇందులో భువనగిరి మండల పరిధిలోని 34 సర్పంచ్ స్థానాలకుగాను 37 నామినేషన్లు, 294 వార్డు స్థానాలకు గాను 123 నామినేషన్లు, బీబీనగర్ మండలంలో 34 సర్పంచ్ స్థానాలకు గాను 69నామినేషన్లు ,284 వార్డు స్థానాలకు గాను 297 నామినేషన్లు ,పోచంపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీ సర్పంచ్ ల కుగాను 37 నామినేషన్ లు,192 వార్డు స్థానాలకుగాను 123 నామినేషన్లు ,వలిగొండ మండల పరిధిలో 37 గ్రామ పంచాయతీల కు గాను 79సర్పంచ్ నామినేషన్ లు,330 వార్డు స్థానాలకుగాను 189 నామినేషన్లు ,రామన్నపేట మండలంలో 24 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 44 నామినేషన్లు, 232 వార్డు స్థానాలకు గాను 175 నామినేషన్ ల చొప్పున సోమవారం అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు . రెండో విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా రెండవ రోజు 150 సర్పంచ్ స్థానాలకు గాను 270నామినేషన్లు, 1332 వార్డు స్థానాలకు గాను957 నామినేషన్లు దాఖలు అయ్యాయి .నామినేషన్లు సమర్పించబడటం రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల మధ్య నెలకొన్న పోటీ తీవ్రతను వెల్లడిస్తోంది.పార్టీ పరంగా టికెట్ల కేటాయింపులో స్పష్టత రావడంతో స్థానిక నేతలు నేడు భారీగా అనుచరులతో కలిసి నామినేషన్లను దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. నామినేషన్ ప్రక్రియలో గందరగోళం చోటుచేసుకోకుండాపోలీసుల ప్రత్యేక పహారా నడుమ కార్యాలయాల వద్ద బ్యారికేడ్లు ఏర్పాట్లు చేశారు. చాలా గ్రామాల్లో గత ఎన్నికల కంటే ఈసారి పోటీ మరింత ఎక్కువ ఉండనుందనే సంకేతాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.పార్టీ నేతలు గ్రామాల్లో రోజంతా సదస్సులతో, ముఖ్య నేతలమధ్య చర్చలతో అభ్యర్థుల ఎంపికను ఖరారు చేస్తుండగా, నామినేషన్ల వేగం చివరి రోజు పీక్‌కు చేరే అవకాశముంది.నేడు దాఖలు కానున్న నామినేషన్ల సంఖ్య పెరిగే అవకాశంపై అధికారులు, రాజకీయ వర్గాలు నిశితంగా గమనిస్తున్నాయి. ఇదిలా ఉంటే రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్న మండలాల్లో 150 గ్రామపంచాయతీలకు గాను 380 నామినేషన్లు దాఖలు కాగా వాటి పరిధిలోని 1332 వార్డులకు గాను 1123 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

మోతె, డిసెంబర్ 1 ప్రభాతవార్త.



.గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజలందరూ అధికార యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. సోమవారం మోతె మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మామిల్లగూడెం నామినేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు.చివరి రోజు నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తును ముమ్మరం చేసినట్టు తెలిపారు.తహసిల్దార్ వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు, ఆర్ఓలతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దివిస్‌లో మెగా రక్తదాన శిబిరం

చౌటుప్పల్ డిసెంబర్ 1 ప్రభాతవార్త



రక్తం దానం చేయడం వల్ల ఆపద సమయాలలో ఉన్న వారికి ఎంతో ఉపయోగ పడుతుందని చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ పరిశ్రమలో పరిశ్రమ జనరల్ మేనేజర్ సత్యచంద్ర దివి వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా పరిశ్రమలోని 515 మంది ఉద్యోగులు రక్తదాన శిబిరంలో పాల్గొని 515 యూనిట్ల రక్తం ను హైదరాబాద్ లోని ఆరోహి బెడ్ సెంటర్, ఆదిత్య బ్లడ్ సెంటర్, నీలోఫర్ హాస్పిటల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లకు దానం చేశారు. ఈ కార్యక్రమంలో దివిస్ వైస్ ప్రెసిడెంట్లు ఎస్ రామకృష్ణ, హేమంత్ కుమార్, శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, జి బాలకిషోర్, డాక్టర్ దయాకర్, ఆర్ కే సి ప్రతినిధులు సావిత్రి, మోహన్ రావు, దివిస్ ప్రతినిధులు కె శివ ప్రసాద్, కిషోర్ కుమార్, వివిధ బ్లడ్ సెంటర్ల డాక్టర్లు, పరిశ్రమ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధాన్యం డబ్బులు రైతులకు సకాలంలో పడతాయి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01, ప్రభాత వార్త:



ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తదనుగుణంగా ధాన్యం డబ్బులు రైతులకు సకాలంంగా పడతాయని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు, సోమవారం మండల పరిధిలోని పెద్దగూడెం, పిలాయిపల్లి పిఎసిఎస్ కేంద్రాలను కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది, అనంతరం నిర్వాహకులతో మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ఇంకా ఎంత ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని అడిగి తెలుసుకున్నారు, ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కొనుగోలు సమయంలో లారీల సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశాలను వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వైస్ గవర్నర్ గా భవాని

మిర్యాలగూడ డిసెంబర్ 1 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోవాసవి ద్వారా పలు సేవా కార్యక్రమాలతో పేరుగాంచిన రాయపూడి భవాని 2026సంవత్సరానికి వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ గవర్నర్ గా ఆమె ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో బెంచీలను నోట్ పుస్తకాలను, మధ్యాహ్నం భోజనం ప్లేట్లను, అభాగ్యుల నాదుకొనేందుకు అన్నదాన కార్యక్రమాలు, వేసవి కాలంలో మజ్జిగ పంపిణీ, చలివేంద్రాలు ఏర్పాటు చేసి మంచినీరు అందించడం వంటి తదితర సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందారు. ఎంపికైన భవాని మాట్లాడుతూ 2026సంవత్సరంలో సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. వాసవి క్లబ్ చెందిన పలువురు ఆమెను శాలువాలు పూలమాలలతో ఘనంగాసత్కరించారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో

పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో

అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,

సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364